ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శుక్రవారం 06, జూన్ 2025 | 16 పేజీలు




2వ పేజీలో...

# అగ్రనేతలే..టార్గెట్

## ఒక్కొక్కరుగా నేలకొరుగుతున్న కేంద్ర కమిటీ సభ్యులు

ఉధృతమవుతున్న ఆపరేషన్ కగార్

నేషనల్ పార్క్ ఏరియా ఎన్ కౌంటర్ మావోయిస్టు అగ్రనేత సుధాకర్ (నార్ సింహాచలం ) మృతి

ధృవీకరించిన బస్తర్ ఐజి సుందర్ రాజ్

చర్ల , జూన్ 5 ( ప్రభాతవార్త ) : ఆపరేషన్ కగార్ ను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉధృతం చేసాయి.2026 మార్చి 31 మావోయిస్టుల అంతమే లక్షంగా చేసుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అడుజాడల్లో భద్రతా బలగాలు అడవులను జల్లెడ పడుతున్నాయి.ఈ క్రమంలో వరుస ఎన్ కౌంటర్లు జరుగుతున్నాయి.గడిచిన ఎడాదిన్న కాలంలో జరిగిన ఎన్ కౌంటర్లలో సుమారు ఐదు వందల మంది వరకు మావోలను మట్టుపెట్టారు.వీరిలో ఏరియా కమిటీ స్థాయి నుండి డివిజన్ కమిటీ దండకారణ్య స్పెషల్ జోనల్ రాష్ట్ర కేంద్ర కమిటీ సభ్యులు ఉన్నారు..

## మొక్కల పెంపకం ప్రణాళికాబద్ధంగా చేపట్టాలి


కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



9 లో..







## అగ్రనేతలే.. టార్గెట్

(మొదటి పేజీ తరువాయి..)

మావోయిస్టు ఉద్యమానికి వెన్నుదన్నుగా ఉన్న అగ్రనేతలను కేంద్ర కమిటీ సభ్యులను టార్గెట్ చేస్తు ప్రస్తుతం ఆపరేషన్ కొనసాగుతుంది. అగ్రనేతలను హతమార్చితే క్రింది స్థాయి కేడర్ నిస్తేజం అలుముకొని లొంగుబాట్లు అధికంగా ఉంటాయని కొందరు ప్రాణభయంలో ఉద్యమాన్ని వీడి స్వచ్ఛందంగా జన జీవనంలో కలుస్తారనేది కేంద్ర ప్రభుత్వ ఆలోచన విధానం లాగా కనిపిస్తుంది. గడిచిన ఐదు నెలల కాలంలో నలుగురు కేంద్ర కమిటీ సభ్యులు చలపతి మనోజ్ సుధాకర్ తోపాటు మావోయిస్టు చీఫ్ నంబాల కేశవరావు మృతిచెందారు. దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలు రేణుక గుడ్డు మరికొందరు నేతలు ఉండటం గమనార్హం.. తాజాగా నేషనల్ పార్క్ ఏరియాలో గురువారం జరిగిన ఎన్ కౌంటర్ లో మావోయిస్టు కేంద్రకమిటి సభ్యుడు టెంట్ లక్ష్మీ నర సింహాచలం అలియాస్ సుధాకర్ ( 65) మృతి చెందారు. ఇతనిపై కోటి రూపాయల రివార్డు ఉన్నట్లు సమాచారం. ఇతని స్వస్థలం ఆంధ్రప్రదేశ్ లోని ఏలూరు జిల్లా చింతలపూడి మండలం ప్రాగడవరం గ్రామం తండ్రి రామకృష్ణ నాయుడు. సుమారు మూడు దశాబ్దాల ఉద్యమ ప్రస్థానంలో అనేక హోదాల్లో పనిచేసి కేంద్ర కమిటీ సభ్యుడయ్యాడు. ప్రస్తుతం ఉన్న కేంద్ర కమిటీ సభ్యుల్లో ఈ సీనియర్ నాయకుడిగా పనిచేస్తున్నాడు. సుధాకర్ ఎన్ కౌంటర్ పై బస్తర్ ఐజీ విడుదల చేసిన ప్రకటనలో ఈ విధంగా పేర్కొన్నారు. నేషనల్ పార్క్ ఏరియాలో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు సుధాకర్ రాష్ట్ర కమిటీ సభ్యుడు బండి ప్రకాష్ దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటి సభ్యుడు పాపారావుతోపాటు మరికొందరు సభ్యులు ఉన్నట్లు నిఘావర్గాలకు సమాచారం అందిందని ఈ క్రమంలో వారినే లక్ష్యంగా చేసుకొని డిఆర్జీ ఎస్టీఎఫ్ కోబ్రా సంయుక్త బలగాలు నేషనల్ పార్క్ ఏరియాలో సెర్చ్ ఆపరేషన్ చేపట్టాయని అన్నారు. మావోల స్థావరాన్ని గుర్తించిన భద్రతా బలగాలు వారిపై కాల్పులు జరిపారని ఈ కాల్పుల్లో కేంద్ర కమిటీ సభ్యుడు సుధాకర్ మృతిచెందాడని ఘటన ప్రాంతంలో మావోయిస్టు ఆయుధాలు ఇతర సామాగ్రి లభ్యంఅయ్యాయని తప్పించుకున్న మావోల కోసం సెర్చ్ ఆపరేషన్ కొనసాగు తుందని అన్నారు. కాగా ఈ ఎన్ కౌంటర్ పై బిన్న కథనాలు వినిపిస్తు న్నాయి...? ఎదురుకాల్పులు జరిగితే కేంద్ర కమిటీ సభ్యుడు ఒక్కరే ఎలా చనిపోతారని ఆయనకు ఉన్న భద్రతా వలయంలో ఎవ్వరికీ ఎమి కాకుండా ఉంటుందా అన్న సందేహలు వ్యక్తం అవుతున్నాయి..

## అతిగా మద్యం తాగి వాహనాలు నడిపిన కేసులలో 14 మందికి జరిమానా

**కొత్తగూడెం లీగల్, జూన్ 5 - ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం కోర్టులో 14 మందికి జరిమానా విధిస్తూ స్పెషల్ జ్యూడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు బుధవారం తీర్పుచెప్పారు. కొత్తగూడెం వన్ టౌన్ ఎస్.ఐ లు జి. విజయ, తుంగ రాకేష్‌ల కథనం ప్రకారం వాహనాలు నడుపుతుండగా ఇద్దరిని (2) ఆపి బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా వారు మద్యం తాగినట్టు రుజువుగా కోర్టులో ప్రవేశపెట్టగా మెజిస్ట్రేట్ ముందు వారు నేరం ఒప్పుకొనగా, జరిమానా విధించారు. కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్.ఐ. కె. నరేష్ పర్యవేక్షణలో వాహన తనిఖీ చేయుచుండగా పన్నెండు మంది (12) వ్యక్తులు మద్యం త్రాగి వాహనం నడుపుతూ పట్టుబడ్డారు. వారికి బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా మద్యం తాగినట్లుగా రుజువు కాగా కోర్టులో ప్రవేశ పెట్టగా మెజిస్ట్రేట్ విచారించగా నేరం ఒప్పుకున్నారు. వెంటనే జరిమానాలు విధించగా, అట్టి జర్మానాలు చెల్లించారు.

# గ్రామాలలో ఏబిసిడి డ్రైవ్‌లు నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం, జూన్ 5 - ప్రభాతవార్త:**

జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఏబిసిడి డ్రైవ్ లు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు. గురువారం ఏబిసిడి డ్రైవ్, భూభారతి రెవెన్యూ సదస్సులు, బక్రీద్ పండుగ ఏర్పాట్లు, ఇందిరమ్మ ఇండ్లకు ఉచిత ఇసుక సరఫరా, బడిబాట గ్రామసభల నిర్వహణ మరియు వనమహోత్సవ ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాలలో ఏబిసిడి డ్రైవ్ పై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు.




**- ఏ అజోల్లా పెంపకం :**

పశువులకు పోషకాహారం అందించేందుకు అజోల్లా సాగు ప్రోత్సహించాలని దీనికి గాను గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు తమ ఇంటి వద్దనే నిరుపయోగంగా ఉన్న డ్రమ్ములు, ట్యాంకులలో అజోల్ల సాగు చేపట్టే విధంగా అవగాహన కల్పించాలని అధికారులకు ఆదేశించారు.

**- బి బయోచార్ :**

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు బయోచార్ తయారు చేసి వ్యవసాయంలో ఉపయోగించడం ద్వారా మట్టిలో జీవన సారాన్ని పెంచి, అధిక దిగుబడి సాధించి ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని అన్నారు.

**- సి కంపోస్టింగ్ :**

మట్టి ద్వారా ఇటుకలు తయారీ పై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. జిల్లాలో ఇప్పటికే ఐదు యంత్రాలు అందుబాటులో ఉన్నాయని, ఇంకా ఐదు యంత్రాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. వీటి ద్వారా జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలకు మట్టితో ఇటుకలు తయారుచేసి ప్రహరీ గోడలు నిర్మించే విధంగా ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు.

**- డి డిగ్గింగ్ సోక్ పిట్ :**

అన్ని ప్రధాన రహదారులు మరియు కార్యాలయాలలో రానున్న వర్షాకాలంలో ఎక్కడ నీరు నిల్వకుండా ప్రతి చోటా ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని ఆ దిశగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

**- ఎఫ్ ఫామ్ పాండ్స్ :**

జిల్లావ్యాప్తంగా ప్రతి వ్యవసాయ క్షేత్రంలో ఫామ్ పాండ్స్ నిర్మించాలని, రైతులు ఆర్థిక అభివృద్ధి చెందడానికి మొదటి అడుగుగా ఈ ఫామ్ పాండ్స్ ఉపయోగపడతాయన్నారు.

**- భూభారతి రెవెన్యూ సదస్సులు :**

వివిధ రకాల భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులకు వచ్చే రైతుల తో అధికారులు సమన్వయంతో సమస్యలను పరిష్కరించాలన్నారు. ఎక్కువగా ఏ సర్వే నెంబర్లు సమస్యలు వస్తున్నాయో, ఎంతమంది వస్తున్నారు, దానికి గల కారణాలను నమోదు చేయాలన్నారు.

**- ఇందిరమ్మ ఇండ్లకు ఉచిత ఇసుక సరఫరా :**

గ్రౌండింగ్ పూర్తి అయిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఎన్ని ట్రక్కుల ఇసుక అవసరం అవుతుందో ఎంపీడీవోలు తాసిల్దారులకు నివేదికల అందజేయాలన్నారు. తాసిల్దార్లు మరియు ఏడి మైన్స్ అధికారులు సమన్వయంతో అమ్మ ఇండ్ల నిర్మాణాలకు అవసరమైన ఇసుక రవాణాను ప్రణాళిక బద్ధంగా చేపట్టాలని ఆదేశించారు. ఇసుక రవాణా కు సంబంధించి రిజిస్టర్ లో వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు.

**- బడిబాట :**

రేపటినుండి ప్రారంభమయ్యే బడిబాట కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, ప్రతి గ్రామంలో బడిబాట గ్రామసభలు నిర్వహించి విద్యార్థుల వివరాలు నమోదు చేయాలని, మధ్యలో బడి మానివేసిన పిల్లల వివరాలు నమోదు చేసి వారి తల్లిదండ్రులతో మాట్లాడి అర్హత కలిగిన తరగతుల్లో చేర్చే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

**- బక్రీద్ పండగ ఏర్పాట్లు :**

బక్రీద్ పండగ నే పథ్యంలో ఎలాంటి సమస్యలు రాకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఈద్గాల వద్ద మౌలిక వసతులు కల్పించి నమాజ్ వేళల్లో విద్యుత్ అంతరాయం లే కుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మసీదుల వద్ద పారిశుధ్య చర్యలు చేపట్టాలని, చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా వేస్టేజ్ కవర్లను పంపిణీ చేయాలన్నారు. తాగునీటి సరఫరాలో ఇబ్బందు లు రావద్దని, సమయానికి నీరు వచ్చేలా చూడాలన్నారు. ఎలాంటి సంఘటనలు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో పండగ నిర్వహించుకునేలా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

**- వన మహోత్సవం :**

జూలై 1 నుండి ప్రారంభమయ్యే వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడానికి అనువైన ప్రదర్శనలను గుర్తించాలని అధికారులను ఆదేశించారు. వనమహోత్సవంలో ప్రజలకు ఉపయోగపడే మొక్కలు మాత్రమే నాటాలని ఆదేశించారు. రాబోయే సంవత్సర కాలంలో జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా వెదురు సాగు చేసే విధంగా పోడు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. మన జిల్లాలోని అన్నపురెడ్డిపల్లి గ్రామంలో వెదురు సాగు ద్వారా అధిక లాభాలు గడిస్తున్నారని వారిని ఆదర్శంగా తీసుకొని జిల్లా వ్యాప్తంగా అధికంగా వెదురు సాగు చేపట్టి ఎకరానికి లక్ష రూపాయల ఆదాయం పొందాలని కలెక్టర్ కోరారు. ఆటవీ భూమిని ఉపయోగించుకొని ఏ విధంగా అభివృద్ధి చెందవచ్చు పోడు రైతులకు తెలియజేశాల్సిన బాధ్యత అధికారుల మీద ఉందని కలెక్టర్ తెలిపారు.

## పొంగులేటి క్యాంపు కార్యాలయంలో వేడుకలు

**చుంచుపల్లి, జూన్ 5 - ప్రభాతవార్త:**



ఖమ్మం ఎంపీ శ్రీ రామ సహాయం రఘురాం రెడ్డి గారు నేటి తో ప్రజాసేవలో ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారి క్యాంప్ కార్యాలయంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు కేక్ కట్ చేశారు. ఆటో డ్రైవర్లకు దుస్తులు పంపిణీ చేసిన సందర్భంగా మాట్లాడుతూ... ఎంపీ ఏడాది కాలంలో జిల్లాలో నిరంతరం పర్యటిస్తూ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారు.. ఇంక ముందు కూడా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలో ఆళ్ల మురళీ, జేవీస్ చౌదరి, జిల్లా మహిళా అధ్యక్షురాలు దేవి ప్రసన్న, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బుక్యా రాంబాబు, మాజీ కౌన్సిలర్లు శ్రీనివాస్ రెడ్డి, సుందర్, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, కాంగ్రెసు కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పర్యావరణ దినోత్సవం

**లక్ష్మీదేవిపల్లి, జూన్ 5 - ప్రభాతవార్త:**






అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవ సందర్భంగా లక్ష్మీదేవి పల్లి మండలం లోతువాగు గ్రామపంచాయతీ నందు గల ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం నందు శ్రీయుత జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మరియు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) విద్యాచందన, మండలం పరిషత్ అభివృద్ధి అధికారిగారు, మండల పంచాయతీ అధికారి గారు, పంచాయతీ కార్యదర్శులు పంచాయతీ సిబ్బంది ద్వారా శ్రమదానం నిర్వహించనైనది.

# కిష్టారం ఓసి వద్ద రోడ్డు ప్రమాదం

**క్షతగాత్రుని హాస్పిటల్‌కు పంపించిన డాక్టర్ మట్ట**

**సత్తుపల్లి జూన్ 5 ప్రభాతవార్త :**

ఖమ్మం ప్రధాన రహదారి సత్తుపల్లి టు కిష్టారం మార్గం మధ్యలో గల సింగరేణి సమీపంలో ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయి. ఇక్కడ ఉత్పత్తి అవుతున్న బొగ్గును లారీల ద్వారా కొత్తగూడెంకు రవాణా చేయటం ఖాళీగా ఉన్న లారీలు రోడ్డుపై ఉంచటం ఈ రహదారి నిత్యం రద్దీగా ఉండటం అటుగా పోయే వాహనాలు ద్విచక్ర వాహనాలు



సైతం ప్రమాదాల గురై ప్రాణాలు సైతం గాల్లో కలిసిపోయిన సంఘటనలు ఇటీవల జరుగుతున్నాయి. సత్తుపల్లి పట్టణ శివారు కిష్టారం ఓసి ప్రదేశం సమీపంలో ఓ ద్విచక్ర వాహనం వ్యక్తి రోడ్డు ప్రమాదానికి గురైన సంఘటన గురువారం జరిగింది. కిష్టారం గ్రామంలో పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు వెళుతున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద విజయకుమార్ ప్రమాదం జరిగిన వద్ద గుర్తుతెలియని ఆ వ్యక్తిని సింగరేణి వారి సహాయంతో వాహనంలో ఎక్కించి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ మట్టా దయానందు జేవిఆర్ కెష్టారం ప్రాజెక్టు అధికారులు ఎన్వీఆర్ ప్రహ్లాదు ఎంవి నరసింహారావు లను కోరారు. గుర్తు తెలియని వ్యక్తి రోడ్డు ప్రమాదానికి గురై స్పృహ కోల్పోయి ఉండటాన్ని చూసిన డాక్టర్ మట్ట దయానంద్ మానవతా దృక్పథంతో ఆ వ్యక్తిని దగ్గరుండి ఒక వాహనంలో ఎక్కించే హాస్పటల్ పంపించటాన్ని పలువురు డాక్టర్లు అభినందించారు.

# నేరాలు-దారుణాలు



## వైరా మండల సమైక్య సిసి శ్రీనివాసరావు గుండెపోటుతో మృతి

**వైరా,మే05,ప్రభాతవార్త:**



వైరా మండలం సిరిపురం క్లస్టర్ సిసి కోఆర్డినేటర్‌గా విధులు నిర్వహిస్తున్న తేజావత్ శ్రీనివాసరావు గుండెపోటుతో మృతి చెందాడు. తేజావత్ శ్రీనివాసరావు స్వగ్రామం నేలకొండపల్లి మండలం అజయ్‌తండా గ్రామం. శ్రీనివాసరావు మరణంతో ఆ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. తేజావత్ శ్రీనివాసరావు గత నాలుగు సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తున్నాడు. శ్రీనివాసరావు మరణవారనత తెలుసుకున్న డిఆర్‌డివో పిడి సన్యాసయ్య అజయ్ తండా వెళ్లి శ్రీనివాసరావు భౌతికఖాయం వదనద పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం డిపార్ట్‌మెంట్ నుంచి వచ్చే తక్షణ సహాయం క్రింద రూ.30వేలు శ్రీనివాసరావు కుటుంబ సభ్యులకి అందజేశారు. శ్రీనివాసరావుకు నివాళులు అర్పించిన వారిలో డిపిఎం దర్గయ్య, పి.రాజేష్, హెచ్‌ఆర్ ఏపిఎం కిరణ్‌రాయి, వైరా ఏపిఎం చిన్న వెంకటేశ్వర్లు, కె.శ్యామ్‌కుమార్, వెంకటరామారావు, తిరుమలరావు, శ్రీనివాసరావు ఉన్నారు.



# మద్యం మత్తులో సైకోగా మారిన యువకుడు

**ఐదుగురికి గాయాలు**

**ఆరోగ్య కేంద్రానికి తరలించిన 108 సిబ్బంది**

**చంద్రుగొండ ప్రభాతవార్త**

చంద్రుగొండ మండలంలో గురువారం రాత్రి మద్యం మత్తులో ఓ యువకుడు సైకోగా మారి ఐదుగురుపై దాడి చేసిన ఘటన చోటు చేసుకున్నది. వివరాల్లోకి వెళితే ... గ్రామస్తులు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి చంద్రుగొండ మండలం పోకల గూడెం గ్రామానికి చెందిన బానోత్ నరసింహ అనే యువకుడు గురువారం రాత్రి తన ఇంటికి వెళ్లే దారి కంచ వివాదంలో తన కుటుంబ సభ్యులు కి జుమ్మా



కుటుంబ సభ్యులకి వివాదం జరుగుతున్న క్రమంలో అప్పటికే మద్యం మత్తులో ఉన్న నరసింహం నరరూప రాక్షసుడుల మారి మారణాయుధాలు తో మహిళలు అని కూడా చూడకుండా గుగులో జుమ్మా



.గూగుల్ దేవ్లి తలలు పై దాడి చేయడంతో తలలు పగిలి రక్తస్రావం కావడంతో వారిని కాపాడే అందుకు అడ్డు వచ్చిన గూగుల్ బాల్యా అనే వృద్ధుడిని సైతం పై దాడి చేయగా కాలుకి గాయం కావడం ఘర్షణ విడదీసే క్రమంలో మరో వ్యక్తి పై కూడా దాడి తనకి గాయం కావడంతో కొద్దిసేపటి వరకు అక్కడ ఏం జరుగుతుందో అర్థం కాక 100 కి డయల్ చేయగా పోలీసులు హుటాహుటిన అక్కడ చేరుకొని గాయపడిన వారిని 108 ద్వారా చంద్రుగొండ ఆరోగ్య కేంద్రానికి తరలించారు తరలించిన వారిలో వైద్యం అందించిన డాక్టర్లు ఇరువురు పరిస్థితి విషమించడంతో కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్టు డాక్టర్లు తెలిపారు వీరితోపాటు మరికొందరికి కూడా గాయాలైనట్లు సమాచారం ఇది ఇలా ఉంటే సైకోగా మారడంపై ఆరా తీసిన ప్రభాత ప్రతినిధికి ఆసక్తికరమైన నిజాలు తెలిసాయి గ్రామంలో గంజాయి గుప్పుమంటుంది అంటూ బహిరంగంగానే చెప్పుకొస్తున్నారు గ్రామంలో కొందరు యువత గత కొద్ది నెలల నుండి గంజాయి కి అలవాటు పడి గంజాయి చేయిస్తూ ఎక్కడబడితే అక్కడ ఘర్షణ వాతావరణం సృష్టిస్తున్నట్లు చెప్పుకొస్తున్నారు చిన్న విషయాన్ని కూడా తీవ్రమైన దాడికి దారి తీసే విధంగా యువత సైకోగా మారుతున్నట్లు సమాచారం ఈ ఘర్షణ వాతావరణం కూడా ఓ చిన్న దారి వివాదం కానీ గ్రామస్తులు భయభ్రాంతులకు గురి చేసే విధంగా మారనాయుధాలతో దాడి చేయడమే కాకుండా అడ్డొచ్చిన వారిపై కూడా అదే తరహాలో దాడి చేయడం చూస్తే



ఇది కచ్చితంగా గంజాయి సేవించి ఉంటా రని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్ప టికైనా అధికారు లు స్పందించి ఆ దిశగా ఆర్ తీస్తే అసలు విషయం బయటకు వస్తుం దని తెలుస్తుంది.

# బిజేపి నాయకులు బాలాజీ నాయక్ గుండెపోటుతో మృతి

**తల్లాడ, జూన్ 05, ప్రభాతవార్త**

బిజేపి జిల్లా నాయకులు బాలాజీ నాయక్ గుండెపోటుతో మృతి చెందారు. బాలాజీ నాయక్ స్వగ్రామం అంజనాపురంలో విషాదం నెలకొంది. బాలాజీ నాయక్ బిజేపిలో దశాబ్ద కాలం నుండి క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. బాలాజీ నాయక్ పశ్చిమ బెంగాల్‌లోని కలకత్తాలో గుండెపోటు రావడంతో ఒక్కసారి కుప్పకూలి పోయారు.



విషయం కుటుంబ సభ్యులకు తెలియడంతో వారు హుటాహుటీన కలకత్తా వెళ్ళారు. గ్రామంలో ఎంతో సౌమ్యుడిగా పేరున్న బాలాజీ నాయక్ మరణంతో అటు పార్టీలో, ఇటు గ్రామంలో తీవ్ర విషాదం కలిగించింది. బాలాజీ నాయక్‌కు భార్య, ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

**పలువురు నివాళులు...**

బాలాజీ నాయక్ మృతదేహాన్ని ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి రాజేష్ నాయక్, జిల్లా అధ్యక్షుడు దశరథ్ నాయక్, కార్యదర్శి కృష్ణ నాయక్ తదితరులు సందర్శించి నివాళులర్పించారు.

**బిజేపి నాయకులు నివాళులు...**

బాలాజీ నాయక్ మృతి పట్ల మండల బిజేపి అధ్యక్షుడు చల్లా నాగులు, సీనియర్ నాయకులు ఆపతి వెంకట రామారావు, పెరిక కిరణ్ తదితరులు బాలాజీ నాయక్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. వారి మరణం బిజేపికు తీరని లోటని వారు వాపోయారు.

# రోడ్డు ప్రమాదంలో ఆరుగురికి తీవ్ర గాయాలు

**మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు**

**కారేపల్లి, జనవరి 5 ప్రభాతవార్త :**

సింగరేణి మండలం పోలంపల్లి తండా సమీపంలో రోడ్డు ప్రమాదంలో ఆరుగురుకు తీవ్ర గాయాలు కాగా బాధితులను మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు దీనికి సంబంధించిన వివరాలు ఇలా



ఉన్నాయిమండలంలోని పేరుపల్లి పరిధిలోని



జామల్ పల్లి వివాహ వేడుకలకు వస్తున్న క్రమంలో మ్యాజిక్ వాహనం స్టీరింగ్ విరిగిపోవడంతో అదుపుతప్పి రహదారి ప్రక్కకు వెళ్ళిపోయింది. ఈ సంఘటనలో డ్రైవర్ తో సహా ఆరుగురికి తీవ్ర గాయాలు కాగా ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలం కాచినపల్లి గ్రామం ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు టాటా మ్యాజిక్ పోలంపల్లి రహదారి మార్గంలో వెళ్తున్న క్రమంలో పోలంపల్లి గేట్ తండా గ్రామ శివారులో ఉన్న వాటర్ ట్యాంక్ వద్ద ఈ ప్రమాదం జరిగింది .ఈ ప్రమాదంలో వాహనంలో ప్రయాణిస్తున్న సుమారు డ్రైవర్ తో కలిపి ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. గాయాల పాలైన వారిలో పూసం కృష్ణ పోలబోయిన బోయిన వెంకట్ నర్సు పూణెం రమేష్ పోలె బోయిన కనకయ్య పి సుభద్ర పి సుజాత లకు తీవ్ర గాయాలు కావడంతో ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య వైద్య చికిత్స అందిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని తీవ్ర గాయాలు పాలన ప్రయాణికులను ఆటో సహాయంతో హాస్పిటల్ కి తరలించారు.

# ఇబ్రహీం మృతి తీరనిలోటు...

**- రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి**

**కొత్తగూడెం టౌన్, జూన్ 5 - ప్రభాతవార్త:**

సేవా తత్పరుడు స్నేహశీలి ఖిద్మతే ఇన్సానియత్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఇబ్రహీం ఖమ్మం జిల్లా కూసుమంచి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం సమాజానికి తీరనిలోటని మంచి సేవా దృక్పథం ఉన్న యువకుడ్ని కోల్పోవడం దురదృష్టకరమని రాష్ట్ర మైనార్టీ నాయకులు ఉర్దూఘర్ అధ్యక్షులు డాక్టర్ నయీమ్ ఖురేషి అన్నారు. ఆయన మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ



సానుభూతి తెలిపారు.

# కారు ఫల్టీ కొట్టి వ్యక్తి మృతి..

**కూసుమంచి, జూన్ 5 (ప్రభాతవార్త) :**

కారు ప్రమాదంలో ఓ వ్యక్తి మరణించిన సంఘటన గురువారం నేషనల్ హైవేపై జరిగింది. అందుకు సంబంధించిన వివరాలు ఎస్సై నాగరాజు తెలిపిన ప్రకారం...హైదరాబాద్ వైపునుంచి ఖమ్మం వైపు వెళుతున్న కారు, మధ్యాహ్నం సుమారు రెండున్నర గంటల సమయంలో అదుపుతప్పి డివైడర్ ను ఢీకొట్టడంతో, కారు నడుపుతున్న కొత్తగూడెంకు చెందిన మహమ్మద్ ఇబ్రహీం (35) అక్కడికక్కడే మరణించాడు. ఈ ఘనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో ధరఖాస్తుల ఆహ్వానం

**-ఐటిడిఏ పీవో బి.రాహుల్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

2025 -26 విద్యా సంవత్సరమునకు గాను బెస్ట్ అవైలబుల్ పథకం ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన అర్హులైన గిరిజన విద్యార్థినీ, విద్యార్థులకు 3, 5 8 వ తరగతులలో ప్రవేశం కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి పథకము నందు 03 తరగతికి (38) సీట్లు, 05 వ తరగతికి (20) సీట్లు మరియు 08వ తరగతికి (19) సీట్లతో



కలిపి 77 కలవని ఆయన అన్నారు. ఇట్టి ప్రవేశమునకు దరఖాస్తు ఫారములు సహాయ గిరిజన సంక్షేమ అధికారి ద మ్మ పే ట , భద్రాచలం, ఇల్లందు కార్యాలయాల నుండి మరియు దీదీగిజా, గిరిజన భద్రాచలం కార్యాలయం నుండి పొందవచ్చునని, ఇట్టి ఫారంనకు విద్యార్థి యొక్క కులం, నివాసం మరియు తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ1,50,000/లోపు గ్రామీణ ప్రాంతాల వారు మరియు రూ 2,00,000/లోపు పట్టణ ప్రాంతాల వారు కలిగి ఉన్న వార్షిక (మీ సేవ) ధ్రువీకరణ పత్రాలు దరఖాస్తుకు జతపరిచి ఈ నెల 17 లోపు ఉపసంచాలకులు, గిరిజన సంక్షేమ శాఖ, ఐటీడీఏ భద్రాచలం కార్యాలయం నందు సమర్పించాలని అన్నారు. ఇట్టి ప్రవేశమునకు ఎంపిక లాటరీ పద్ధతిలో ఈ నెల 20 న ఐటీడీఏ భద్రాచలం కార్యాలయం నందు నిర్వహించబడునని అన్నారు. కావున ఆసక్తి గల గిరిజన విద్యార్థిని విద్యార్థులు పైన తెలిపిన గడువు తేదీలోపు దరఖాస్తులను గిరిజన సంక్షేమ శాఖ, ఐటీడీఏ భద్రాచలం కార్యాలయము నందు మాత్రమే సమర్పించవలెనని ఆయన తెలిపారు.

# ప్రచార ఆర్భాటమే...



**-ప్రజలను భాగస్వాములను చేయని ర్యాలీ ఎవరి కోసం ?**

**-ఐటిసి స్వచ్ఛంద సంస్థ పేరుతో వ్యయ ప్రయాసలు ఎవరి మెప్పు కోసం ?**

**బూర్గంపహాడ్, జూన్6,ప్రభాత వార్త:**

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కనీసం గ్రామ ప్రజలకు సమాచారం ఇవ్వకుండా ప్రచార ఆర్భాటానికి తెర తీయడం, గ్రామ శివారులో ఊర చెరువు వద్ద ఫోటోలకు మాత్రమే ఫోజులిస్తూ చెత్త సేకరణ చేయడం పై పలువురు మండిపడుతున్నారు. ఐటిసి పిఎస్పిడికి చెందిన ఓ స్వచ్ఛంద సంస్థ పేరుతో హంగామా చేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి జములారెడ్డి ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పరిసరాల పరిశుభ్రంగా ఉంచాలని, ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించాలని కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అయితే ఇంత వరకు బాగానే ఉన్నప్పటికీ ఓ స్వచ్ఛంద సంస్థ హంగామాతో కాస్తా తలనొప్పిగా మారిందనే వాదనలు వినిపిస్తున్నాయి. నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామ శివారులోని ఊర చెరువు వద్ద ఫోటోలకు ఫోజు ఇస్తూ చెత్త సేకరణ చేయడం పై పలువురు బహిరంగంగా ఆ స్వచ్ఛంద సంస్థపై మండిపడుతున్నారు. చేసింది ఏమి లేదని కనీసం స్థానిక ప్రజలకు సమాచారం కూడా ఇవ్వకుండా వచ్చి ప్రజలను భాగస్వాములుగా చేయవలసిన కార్యక్రమంలో కేవలం వారి సిబ్బందితో కార్యక్రమాన్ని నిర్వహించడం విడ్డూరంగా ఉందని పలువురు విమర్శిస్తున్నారు. కేవలం అధికారులు నిర్వహిస్తున్న కార్యక్రమంలో ఆ స్వచ్ఛంద సంస్థ వారు కలిసి మేమే ప్రోగ్రాం చేశామనే విధంగా ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారనే వాదనలు వినిపిస్తున్నాయి. ఈసందర్భంగా నిర్వహించిన ర్యాలీలో సైతం ప్రజలను భాగస్వాములుగా చేయకుండా ర్యాలీ చేపట్టి, ప్రజలను చైతన్యం చేయవలసిన ర్యాలీలో ప్రజలే లేకుండా చేసిన ర్యాలీ వల్లన ఎవరికి అవగాహన కల్పించారో సదరు స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులకే తెలియాలి. ఈ కార్యక్రమం అసలు ప్రజలకు అవగాహన కల్పించడానికా... లేదా స్వచ్ఛంద సంస్థ ద్వారా ఆర్భాటాలు చేసి ఆ స్వచ్ఛంద సంస్థ ఉనికిని చాటి చెప్పుకోవడం కోసమా అనేది ప్రశ్నగా మిగిలింది. ఈవిషయంపై ఐటిసి ఉన్నతాధికారులు ఏవిధంగా స్పందిస్తారో వేచి చూడాలి.

# అర్హులైన పేదలందలకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి -బీఆర్ఎస్

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండలంలోని పెద్దనల్లబల్లి గ్రామ మహిళలు, బీఆర్ఎస్పార్టీ యూత్ కమిటీ నాయకుడు వాగే కృష్ణ ఆధ్వర్యంలో గ్రామపంచాయితీలో అర్హులైన పేదలకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని పంచాయితీ కార్యలయాన్ని ముట్టడించి ధర్నా చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వాగే కృష్ణ మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాలకు కేటాయించ వలసిన ఇందిరమ్మ ఇండ్లను కొందరు తమ రాజకీయ లబ్ధికోరకు స్వార్థపూరితముగా అనర్హులకు కేటాయించారని, గూడులేని నిరుపేదలను పట్టించుకోలేదని వాపోయారు. ఈ విషయమై గ్రామ కార్యదర్శిని వివరణ కోరి మీరు ఎంపిక చేసిన వారి వివరాలు చెప్పండి ఏ ప్రాతిపదికన ఇందిరమ్మ ఇండ్లకు లబ్ధిదారులను ఎంపికచేసారో తెలపాలని కోరారు.ఇప్పటికైనా ఆది కారులు తక్షణమే



అనర్హులకు కేటాయించిన ఇండ్లను రద్దుచేసి అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని కోరారు. లేని పక్షంలో గ్రామంలో ప్రజాగ్రహాని కి గురికాక తప్పదని అన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ మహిళలు మడకం విజయలక్ష్మి, మట్ట పుష్ప, మట్ట లక్ష్మి,మట్ట రామకృష్ణ,మట్ట లింగమూర్తి, మట్ట వెంకటేష్, మట్ట ధర్మరాజు, తెల్లం వెంకటేష్,మడకం సాయికృష్ణ.బయమ్మ .మట్ట లక్ష్మితదితరులు పాల్గొన్నారు.

# మ్యూజియంకు వచ్చే సందర్శకులకు కల్తీ లేని ఆహారపదార్థాలు అందించాలి

**-ఐటిడిఏ పీవో బి.రాహుల్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

గిరిజన మహిళలు తయారు చేసిన వివిధ రకాల ఆహార పదార్థాలు ఎటువంటి కల్తీ లేకుండా మ్యూజియంకు వచ్చే సందర్శకులకు సరసమైన ధరలకు అందించాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. గురువారం నాడు తన ఛాంబర్ లో శ్రీ ముత్యాలమ్మ జాయింట్ లయబిలిటీ గ్రూప్ ఆర్ కొత్తగూడెం గిరిజన గ్రూప్ మహిళలు తయారుచేసిన ఇప్పపువ్వు లడ్డు మరియు ఇతర ఆహార పదార్థాలను ఆయన చవిచూసిన అనంతరం ఆయన మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుంచి మ్యూజియం సందర్శనకు అధిక సంఖ్యలో జనాలు వస్తూ ఉంటారని వారికి అమ్మకాలు జరిపే ఇప్పపువ్వు లడ్డూలు, మునగాకు కారం పొడి, కరివేపాకు కారంపొడి, వామువిడి కాయ పచ్చళ్ళు ఏ రోజుకు ఆ రోజు తాజాగా తయారుచేసి అమ్మకాలు జరపాలని, తయారు



చేసే ప్రతి వస్తువు నాణ్యతగా ఉండేలా చూడాలని మహిళలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జేడియం హరికృష్ణ,ముత్యాలమ్మ లియాబిలిటీ గ్రూప్ మహిళలు సున్నం సమ్మక్క, సున్నం శిరీష, సోడే మున్ని, వేల్పుల దేవి, సున్నం స్వాతి, రమాదేవి, ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.





# ఐటిడిఏ పిఓను కలిసిన సాయిబాబా ఆలయ కమిటీ

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సెంటర్లో ఉన్న శ్రీ సాయి బాబా వారి మందిరం ఆలయ కమిటీ కార్యవర్గం గురువారం ఐటిడిఏ పిఓ బి.రాహుల్ను కలిసి బాబా వారి ఆలయం ముందు మరియు అన్నప్రసాద సత్రం ముందు వేయదలచిన షెడ్డు నిర్మాణం గురించి వివరించారు. ఈ సందర్భంగా వారిని శాలువాతో సత్కరించారు. ప్రధాన అర్చకులు ఆకెళ్ళ శ్రీరామ్ శర్మ ఆశీర్వచనం చేసి బాబా వారి ప్రసాదం అందజేశారు. బాబా ఆలయం ముందు, మరియు అన్నప్రసాద సత్రం ముందు వేయదలచిన షెడ్డు నిర్మాణం బ్లూ ప్రింట్ కాపీని జతచేస్తూ వినతిపత్రం అందించారు. ఆయన దీనికి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కొమ్మనపల్లి ఆదినారాయణ, గౌరవ అధ్యక్షుడు కురిచేటి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి అబ్బి నేని శ్రీనివాసరావు, కోశాధికారి గొర్ల వెంకటేశ్వరరావు మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# గోదావరి ఘాట్ వద్ద శ్రమదానం

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఐటీసీ వావ్ ఈ శ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గోదావరి ఘాట్ నందు శ్రమదానం, సైన్ క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్డీవో దామోదర్రావు హాజరై పర్యావరణ రక్షణ యొక్క ఆవశ్యకతను వివరించారు. అదేవిధంగా ఎన్ఎస్ఎస్ స్పెషల్ ఆఫీసర్ మరియు అసిస్టెంట్ ప్రొఫెసర్ కామేశ్వరరావు మాట్లాడుతూ .. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం వలన కలిగే హానిని వివరించారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటాలని, భావి తరాలకు మంచి పర్యావరణాన్ని అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాసరావు, ఐటీసీ వావ్ - ఈ శ్రీ సభ్యులు, యాత్రికులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటాలి

**-జడ్పీ సీఈవో నాగలక్ష్మి**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::**

పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు జిల్లా పరిషత్ సీఈవో కే.నాగలక్ష్మి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. గ్రామపంచాయతీ కార్యదర్శులకు పర్యావరణంపై అవగాహన కల్పించారు. పర్యావరణాన్ని కాపాడుకోవడానికి మొక్కలను పెంచాలని, ప్రతి ఒక్కరూ ఒక్క మొక్కను అయినా నాటాలని, ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత

- ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించుకోవాలి
- హెడ్డాఫీస్‌లో పర్యావరణ ప్రతిజ్ఞ
- పాల్గొన్న డైరెక్టర్లు సూర్యనారాయణ, వెంకటేశ్వర్లు



కొత్తగూడెం, జూన్ 5 – ప్రభాతవార్త:

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సంధర్భముగా సింగరేణి వ్యాప్తం నిర్వహించే పర్యావరణ దినోత్సవ వేడుకలలో భాగముగా గురువారం సింగరేణి ప్రధాన కార్యాలయంలో ఎన్విరాన్మెంట్ విభాగము ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాన్ని ఘనముగా నిర్వహించారు. జిఎం (ఎన్విరాన్మెంట్) బి.సైదులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమములో ముఖ్య అతిధిగా డైరెక్టర్(ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, విశిష్ట అతిధులుగా డైరెక్టర్ (పి పి) పా కే.వెంకటేశ్వర్లు, జిఎం(సిపిపి) ఏ.మనోహర్, గుర్తింపు సంఘం (ఏఐటియుసి) సెంట్రల్ సెక్రటరీ వంగా వెంకటేశ్వర్లు, ప్రాతినిధ్య సంఘం (ఐఎన్‌టియుసి ) సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సి.త్యాగరాజన్, కార్పొరేట్ సిఎంఓఏఐ ప్రెసిడెంట్ ఎస్.వెంకటా చారి గార్లు పాల్గొన్నారు. అనంతరం అడిషనల్ మేనేజర్ పి.రవి కిరణ్ అందరిచే పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞను చేయించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధి డైరెక్టర్(ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ మాట్లాడుతూ… ప్రపంచ పర్యావరణ దినోత్సవం, ఏటా జూన్ 5న జరుపుకుంటాము. ఈ కార్యక్రమం మన భూమిని రక్షించడానికి మరియు సంరక్షించవలసిన తక్షణ అవసరాన్ని గుర్తుచేస్తుంది. 1972లో ఐక్యరాజ్యసమితిచే ప్రకటించబడిన ఈ దినోత్సవం ప్రపంచవ్యాప్త అవగాహనను పెంపొందించడం మరియు పర్యావరణ పరిరక్షణ చర్యలను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రతి సంవత్సరం, ఒక విభిన్న థీమ్ తో నిర్వహించబడుతుంది అన్నారు. ఈ సంవత్సరం థీమ్ ' ప్రపంచ వ్యాప్తముగా ప్లాస్టిక్ కాలుష్యానికి ముగింపు పలుకుదాం" దీనిని ఈ సంవత్సరం సౌ త్ కొరియానిర్వహిస్తున్నది అని తెలిపారు. ప్లాస్టిక్ కాలుష్యం నిశ్శబ్దంగా మన భూమిని, నీటిని, గాలిని కలుషితం చేస్తోంది. ఒక్కసారి వాడి పారేసే ప్లాస్టిక్ బాటిళ్లు, కవర్లు, ప్లేట్లు, గ్లాసులు, స్ట్రాలు వంటివి కొన్ని నిమిషాల వినియోగానికే పరిమితమైనా అవి శతాబ్దాల పాటు విచ్ఛిన్నం కాకుండా భూమిలో వ్యర్థాలుగా మిగిలిపోతాయి అని తెలిపారు. మనసంస్థ గౌరవ ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ ఆదేశాలతో, ప్రతి అడుగు పచ్చదనం అనే నినాదం తో సింగరేణి సంస్థ అన్ని ఖాళీ ప్రదేశాలలో, ఓబి డంపులపై పెద్ద ఎత్తున మొక్కలను నాటామని, అందులో భాగంగా ఇప్పటి వరకు 15,231 హెక్టార్ల ప్రాంతంలో 5.47 కోట్ల మొక్కలు నాటడం అలాగే సమీప గ్రామస్తులకు 2.29 కోట్ల మొక్కలను ఉచితంగా పంపిణీ చేయటం జరిగింది. దీని ద్వారా సాలీన 2.14 మిలియన్ టన్నుల కర్బన ఉద్గారాలను తగ్గించగలిగాము. జూన్ 1, 2025 నుండి సింగరేణి వ్యాప్తంగా చేపడుతున్న వన మహోత్సవం లో భాగంగా ఈ ఏడాది సింగరేణి వ్యాప్తముగా 675 హెక్టార్ల ప్రాంతంలో 40 లక్షల మొక్కలు నాటుటకు ప్రణాళికలు రూపొందించామని తెలిపారు.

డైరెక్టర్ (పి పి) పా కే.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ… మానవ ఉనికిని కాపాడటానికి ప్రతి ఒక్కరూ విధిగా చెట్లను పెంచి పర్యావరణం కాపాడటం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. నీరు మానవాళికి ఎంత అవసరమో అందరికీ తెలుసు. అందుకు నీటి సంరక్షణ ప్రయత్నాలలో భాగంగా నీటిపారుదల మరియు గృహ వినియోగం కోసం గని నుండి బయటకు పంపే నీటిని శుద్ధి చేసి అందించడం జరుగుతోంది అని, పర్యావరణ బాధ్యతతో చుట్టుపక్కల గ్రామాలలో వర్షపు నీటిని ఒడిసిపట్టేందుకు ఇంకుడు గుంతల నిర్మాణాలు, 25 కి పైగా సాగు నీటి చెరువులలో పూడిక తొలగింపు, చెక్ డ్యామ్ల నిర్మాణం, అర్బన్ పార్కుల అభివృద్ధి వంటి అనేక కార్యక్రమాలను చేపట్టడం జరిగినది అని, దీంతో పాటుగా భూగర్భ జలాలను మెరుగుపరచడానికి సింగరేణి "నీటి బిందువు, జల సింధువు" అనే బృహత్ కార్యక్రమాన్ని ఏప్రిల్, 2025 లో చేపట్టడం జరిగిందని, దీనిలో భాగంగా ఇప్పటివరకు సుమారుగా 55 మినీ చెరువుల నిర్మాణం పూర్తిచేయడం జరిగినది అని తెలిపారు. సంస్థ ఛైర్మన్ ఆదేశాల మేరకు ఉద్యోగులందరూ ప్లాస్టిక్ వినియోగాన్ని ముఖ్యంగా ఒక్కసారి వాడి పారేసే వస్తువులను మరియు ప్లాస్టిక్ వ్యర్థాలను పూర్తిగా తగ్గించాలని, అలాగే బయోడిగ్రేడబుల్ ప్లాస్టిక్ వస్తువులు మరియు ప్రత్యామ్నాయ పర్యావరణ అనుకూల ఉత్పత్తుల వినియోగాన్ని ప్రోత్సహించాలని, ప్లాస్టిక్ సంచులకు బదులుగా కాటన్ లేదా జనపనార సంచులను వాడాలని, ప్లాస్టిక్ ప్లేట్లు గ్లాసులకు బదులుగా కాగితపు వస్తువులను వాడడం, సాధ్యమైనంతవరకు ప్లాస్టిక్ బాటిళ్ళ వినియోగం తగ్గించి స్టీల్ బాటిళ్లను వినియోగించాలని, పదార్థాలను నిల్వ ఉంచేందుకు ప్లాస్టిక్ డబ్బాలకు బదులుగా గాజు లేదా స్టీల్ డబ్బాలు వాడాలని, అలాగే పరిసరాలను శుభ్రంగా ఉంచుతూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించుకోవాలని ఈ సందర్భంగా జిఎం(సిపిపి) ఏ.మనోహర్ గారు ఉద్యోగులందరిని ఉద్దేశించి అన్నారు.



# ప్రజల ఆరోగ్యంలో ఆశా కార్యకర్తదే కీలక పాత్ర..

-కుటుంబం నియంత్రణ పద్ధతులపై అవగాహన కల్పించాలి
-వైద్య సిబ్బంది సమీక్ష సమావేశంలో పాల్గొన్న డిప్యూటీ



అన్నపురెడ్డిపల్లి, జూన్ 05(ప్రభాతవార్త):

మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వైద్య ఆరోగ్యశాఖ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ జయలక్ష్మి గురువారం సందర్శించారు.ఆరోగ్య కేంద్రంలోని రక్త పరీక్ష కేంద్రాన్ని పరిశీలించి..రోగుల రక్త నమోనాలను టీహబ్ కేంద్రానికి త్వరగా పంపించాలన్నారు.అనంతరం వైద్యురాలు ప్రియాంక ఆధ్వర్యంలో ఆరోగ్యశాఖ సిబ్బందితో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె పాల్గొన్నారు.సమీక్ష సమావేశం లో అధికారి ణ ' మాట్లాడుతూ…కుటుంబ నియంత్రణ పద్ధతుల గురించి గ్రామాల్లోని నవదంపతులకు సువివరంగా వివరించి. అవగాహన కల్పించాలన్నారు.వర్షాకాల సీజన్ ప్రారంభమైతున్న తరుణంలో ఇళ్ల చుట్టూ ప్రక్కల పరిసరాలు,వీధుల్లో నీటి నిల్వలు ఉన్నట్లు గుర్తిస్తే…దోమల లార్వాల నిర్మూలనకు గ్రామ పంచాయతీ అధికారికి సమా చారం అందించాలన్నారు.ప్రజల ఆరోగ్యం పై దృష్టి సారించి.ఆరోగ్య చర్య లు తీసుకోవాలన్నారు.ఆరోగ్య ఉప కేంద్రాల పరిధిలో రక్తపోటు,మధుమేహం వ్యాధి గ్రస్తులను గుర్తించుటకు క్యాంపులు నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి మంగళవారం నిర్వహించే ఆరోగ్య మహిళ క్లినిక్ ను మహిళలందరూ వినియోగించుకునేలా విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు జరగాలని.అందుకు తగు ప్రణాళికలు చేయాలని సూచించారు.పల్లె ప్రజల ఆరోగ్యంలో ఆశా కార్యకర్తదే కీలక పాత్రని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ప్రియాంక,తన్మయి,వైద్య సిబ్బంది సిహెచ్ సోమ్లా నాయక్,డిపిఎంఓ వెంకటేశ్వరరావు,పిహెచ్ఎన్ ఎస్తేర్ రాణి,హెల్త్ ఎడ్యుకేటర్ జయలక్ష్మి,హెల్త్ సూపర్వైజర్ ప్రకాష్ రావు, ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు తదితరులు ఉన్నారు.






చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# నేటి నుంచి బడిబాట ప్రారంభం..

- జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరచారి

కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూన్ 5 – ప్రభాతవార్త:



రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ సూచనల ప్రకారం శుక్రవారం నుండి జిల్లాలో బడిబాట కార్యక్రమం ప్రారంభమవుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ ఎం. వెంకటేశ్వర చారి తెలిపారు. ఈ బడిబాటలో ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాల్గొని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదును పెంచాలని ఆదేశించారు. రాష్ట్ర విద్యాశాఖ అందించిన షెడ్యూల్ ప్రకారం ఆరవ తేదీ నుండి 19వ తేదీ వరకు కార్యక్రమాలను నిర్వహించి పాఠశాలలో పిల్లలు చేరిన వివరాలను సూచించిన వెబ్సైట్లో ప్రతిరోజూ సాయంత్రానికల్లా నమోదు చేయాలని అన్నారు. మండల విద్యాశాఖ అధికారులు, మండల అభివృద్ధి అధికారుల సహకారంతో మండల స్థాయి కమిటీలను ఏర్పాటు చేసుకొని ఆ కమిటీల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించాలి. అంతేకాక స్వయం సహాయక సంఘాల సభ్యులను, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులను, గ్రామ పెద్దలను, గౌరవ ప్రజా ప్రతినిధులను ఈ కార్యక్రమంలో భాగస్వామ్యులను చేసి, ప్రభుత్వ పాఠశాలలలో పిల్లలకు అందిస్తున్న వివిధ రకాల వనరులైన ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, ఏకరూప దుస్తులు, కృత్రిమ మేధ ఆధారిత బోధన, డిజిటల్ తరగతి గదులు వంటి సౌకర్యాలను విస్తృత ప్రచారం ద్వారా ప్రజలందరకు చేరవేయాలని ఆదేశించారు.

# బడిబాట ముందస్తు ప్రణాళిక

కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూన్ 5 – ప్రభాతవార్త:

శుక్రవారం నుండి నిర్వహించబడనున్న బడిబాట కార్యక్రమాలను తేదివారీగా ప్రభుత్వం సూచించిన రీతిలో విధిగా నిర్వహించాలనీ రోజువారీ నివేదికలను మండల డెస్క్‌నకు పంపాలని కొత్తగూడెం మండల విద్యాశాఖాధికారి డాక్టర్ ప్రభుదయాల్ ఆదేశించారు. యం ఆర్ సి కార్యాలయంలో గురువారం సకల పాఠశాలల బాధ్యులతో ముందస్తు సమావేశం నిర్వహించారు. మొదట జిల్లా కలెక్టర్ స్ఫూర్తితో కొత్తగూడెం మండలంలో గల అన్ని పాఠశాలల్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అదే రీతిలో బడిబాట ను విజయవంతం చేయాలని కోరారు. 6న గ్రామసభ నిర్వహించి పాఠశాల పనితీరు, ప్రభుత్వం కల్పిస్తున్న సకల సౌకర్యాల గురించి వివరించాలన్నారు. పాఠశాల ఆవాస ప్రాంతంలో గల బడి ఈడు గల పిల్లలంతా వందశాతం బడుల్లో చేరేలా ప్రతి ఒక్కరూ తోడ్పాటును అందించాలన్నారు. ప్రభుత్వం సూచించిన ప్రకారం రోజువారీ ఆయా కార్యక్రమాలను తూచా తప్పకుండా ఆచరించలన్నారు. ఈ ప్రత్యేక సమావేశంలో సకల హెచ్ఎంలు, సీఆర్పీలు, ఎంఆర్సీ సిబ్బంది పాల్గొన్నారు.



# సులభ్ కాంట్రాక్టు కార్మికులకు హక్కులు, సౌకర్యాలు కల్పించాలి

**- కదం తొక్కిన కాంట్రాక్టు కార్మికులు**

**- ఇఫ్టూ ఆధ్వర్యంలో హెడ్డాఫీస్ ఎదుట ధర్నా**

కొత్తగూడెం, జూన్ 5 - ప్రభాతవార్త:

సింగరేణిలో పనిచేసే సులబ్ కాంట్రాక్టు కార్మికుల హక్కులు సౌకర్యాల కోసం గురువారం కొత్తగూడెంలోని సింగరేణి హెడ్ ఆఫీస్ ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాకు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎండి రాసుద్దీన్ అధ్యక్షత వహించగా ఈ సందర్భంగా టి. శ్రీనివాస్ ఇఫ్టూ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ(ఇఫ్టూ) భారత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ... పర్మనెంట్ కార్మికుల ఆరోగ్యం పరిసరాల పరిశుభ్రతను దృష్టిలో ఉంచుకొని సింగరేణి యాజమాన్యం సాముహిక మరుగుదొడ్లను నిర్మించింది. భూమి, నీరు, కరెంటు, నిర్మాణ ఖర్చులు మొత్తం సింగరేణి సంస్థవే అన్నారు. ప్రస్తుతం సింగరేణి యాజమాన్యం ఒక కాంప్లెక్స్‌కు 25000 వేల రూపాయలు ఇస్తుంది. ఇందులో 15000 వేల రూపాయలు సఫాయి కర్మ చారి వేతనం చెల్లిస్తుంది. ఫినయిల్, యాసిడ్, బ్లీచింగ్, పౌడర్, చీపుర్లు, బకెట్ల కు సుమారు నెలకు వెయ్యి రూపాయలు మెటీరియల్ ఇస్తుంది అంటే 16000 రూపాయలు ఖర్చు అవుతుంది ఇంకా 9000 వేల రూపాయలు ఒక్క సులభ్ కాంప్లెక్స్ కు కమిషన్ గా సింగరేణి యాజమాన్యం ఇస్తుంది. సులభ్ సంస్థ లాభాపేక్ష లేని స్వచ్ఛంద సంస్థ అని బయట ప్రపంచానికి ప్రచారం ఉంది. కానీ సింగరేణిలో సుమారు 220 సులబ్ లలో పనిచేసే కార్మికులకు కనీస వేతనం జీ.వో మినహా చట్టబద్ధహక్కులు అమలు చేయడం లేదు కోట్లాది రూపాయలు లాభాలు వస్తున్నప్పటికీ సులబ్ కార్మికులకు బోనస్, ఈ పి.ఎఫ్ ఈ.ఎస్.ఐ తదితర చట్టబద్ధ హక్కులు ఇవ్వకుండా, గత సంవత్సర కాలంగా పెండింగ్ లో ఉన్న జీ.వో లను అమలు చేయకుండా శ్రమ దోపిడీ చేస్తుంది. ప్రిన్సిపుల్ ఎంప్లాయర్‌గా సింగరేణి యాజమాన్యం ఈ హక్కులను అమలు చేయకుండా సులబ్ సమస్త పట్ల ఉదారంగ వ్యవహరిస్తుంది. సులబ్ కార్మికుల చట్టబద్ధహక్కులకై అనేకసార్లు ఆందోళనలు మెమోరండాలు ఇచ్చిన యాజమాన్యం స్పందించలేదు. 2024 నవంబర్ లో కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముందు ధర్నా చేసిన సందర్భంగా సింగరేణి అధికారులు సులభ్ సంస్థను మార్చి మరో సంస్థకు ఇచ్చి కార్మిక హక్కులన్నీ అమలు చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ హక్కుల అమలు కాలేదు. సులబ్ సంస్థ ను మార్చలేదు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం సులబ్ కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని కోరుతున్నామన్నారు. సులభ్ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే జూన్ 16 వ తేదీ అనంతరం మేము అన్ని జి.యం. కార్యాలయాల ముందు ధర్నాలు, నిరసన కార్యక్రమాలు సమ్మె చేస్తామని హెచ్చరిస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ బ్రహ్మానందం, సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు, టి శ్రీనివాస్ బి అశోక్ మల్లేష్ ఎన్ సంజీవ్ కొండపల్లి శ్రీను, రాధా రాజేశ్వరి, వెంకన్న, రాజేష్, వాసు, శరత్ తదితరులు పాల్గొన్నారు.






# ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ జయలక్ష్మి

చంద్రుగొండ ప్రభాతవార్త :

మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వైద్య ఆరోగ్యశాఖ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ జయలక్ష్మి గురువారం సందర్శించారు. ఆరోగ్య పరిశీలించి రికార్డులను పరిశీలించి స్టేషనరీ రూమ్ లోనే ఉన్న ఫైల్స్ ను క్షుణ్ణంగా పరిశీలించినారు ..అనంతరం డాక్టర్ తనుజ ఆధ్వర్యంలో ఆరోగ్యశాఖ సిబ్బందితో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె పాల్గొన్నారు. నమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ...కుటుంబ నియంత్రణ పద్ధతుల గురించి గ్రామాల్లోని నవదంపతులకు వివరించి. అవగాహన కల్పించాలన్నారు. వర్షాకాల సీజన్ ప్రారంభమైతున్న తరుణంలో ఇళ్ల చుట్టూ ప్రక్కల పరిసరాలు, వీధుల్లో నీటి నిల్వలు ఉన్నట్లు గుర్తిస్తే...దోమల నిర్మూలనకు గ్రామ పంచాయతీ అధికారికి సమాచారం అందించాలన్నారు .ప్రజల ఆరోగ్యం పై దృష్టి సారించి. ఆరోగ్య చర్యలు తీసుకోవాలన్నారు .ఆరోగ్య ఉప కేంద్రాల పరిధిలో రక్తపోటు, మధుమేహం వ్యాధిగ్రస్తులను గుర్తించుటకు క్యాంపులు నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి మంగళవారం నిర్వహించే ఆరోగ్య మహిళ క్లినిక్ ను మహిళలందరూ వినియోగించుకునేలా విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు జరగాలని. అందుగు తగు ప్రణాళికలు చేయాలని సూచించారు. పల్లె ప్రజల ఆరోగ్యంలో ఆశా కార్యకర్తదే కీలక పాత్రని తెలిపారు .ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకట్ ప్రకాష్, డాక్టర్ నేహా మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.












# మొక్క నాటిన నూతన కార్యదర్శి కరుణ కుమారి

కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూన్ 5 - ప్రభాతవార్త:

పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా జిల్లా గ్రంథాలయ ఆవరణలో జిల్లా గ్రంథాలయ నూతన కార్యదర్శి కే కరుణ కుమారి గురువారం మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రంథాలయ కార్యదర్శిగా పదవీ బాధ్యతలు చేపట్టిన మొదటి రోజే గ్రంథాలయావరణలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కని నాటడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని చెప్పారు. అడవులు అంతరించిపోయి వాతావరణ సమతుల్యతలో మార్పులు చోటు చేసుకుంటున్నాయని విరివిగా మొక్కలను నాటడం ద్వారా రాబోయే తరాలకు మేలు జరుగుతుందని చెప్పారు. బాధ్యతగా ప్రతి ఒక్కరూ తలా ఒక మొక్కను నాటాలని సూచించారు. అనంతరం నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆమెకు సిబ్బంది మొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ ఇంచార్జ్ ధ. నవీన్ కుమార్, గ్రంథ పాలకురాలు జి. మణిమృదుల, రీటైడ్ ఉద్యోగి కోటేశ్వర రావు విద్యార్థిని విద్యార్థులు మరియు పాఠకులు పాల్గన్నారు.



# ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి ప్లాస్టిక్ పై యుద్ధం చేద్దాం రండి...

కొత్తగూడెం టౌన్, జూన్ 5 - ప్రభాతవార్త:



ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించుకోవడంలో భాగ స్వామ్యం అవ్వాలని ప్రపంచ పర్యావరణ పరిరక్షణ సంస్థ అధ్యక్షులు డాక్టర్ సీ హెచ్ భద్ర పిలుపునిచ్చారు. జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సంస్థ అధ్యక్షులు డాక్టర్ భద్ర, కన్వీనర్ డాక్టర్ కస్తూరి శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు హైకోర్టు అడ్వకేట్ బి.ఎస్ భార్గవ్ కుమార్ ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో గురువారం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సంస్థ బృందం, పర్యావరణ ప్రేమికులు, కార్యకర్తలు పాల్గొని ఆయా ప్రదేశాలలో మొక్కలు నాటడం హర్షణీయమని భద్ర కొనియాడారు. 2025-26 వరకు భూగోళం నుంచి ప్లాసిక్ కు విముక్తి కల్పించేలా మనమందరం పనిచేయాలని ఈ సందర్భంగా సూచించారు. ప్లాస్టిక్ వాడకంతో కాలుష్యం పెరిగిపోయి భూమి సారవంతం తగ్గిపోతుందన్నారు. దీనివలం అనేక రకాల కొత్త కొత్త వ్యాధులు, సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయన్నారు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ పర్యావరణ సంస్థ ప్రధాన కార్యదర్శి నిఖిల్ సాయి, సంస్థ కోశాధికారి భారత ప్రభుత్వం ఫుడ్ కార్పొరేషన్ ఇండియా బోర్డు మెంబర్ ఎండి రిజ్వాన్, సహాయ కార్యదర్శి రాజేష్ గౌడ్ మిట్టపల్లి రామకృష్ణ రాయలసీమ విభాగం అధ్యక్షులు, సునీల్ రెడ్డి ప్రముఖ యువ కవి రచయిత ఎంఎస్ ఆర్ ప్రపంచ పర్యావరణ సంస్థ పిఆర్ఓ చందు, ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా రెండు వేల మొక్కలు నాటి పర్యావరణ ప్రతిజ్ఞ చేశారు వివిధ ప్రాంతాలలో పెద్ద ఎత్తున పర్యావరణ ప్రేమికులు, ప్రపంచ పర్యావరణ సంస్థ బృందం మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుతామని ప్లాస్టిక్ రహిత భూగోళాన్ని నిర్మిద్దామని ప్రతిజ్ఞ చేశారు.

# ఖమ్మం జిల్లా మేడేపల్లి గ్రామ పంచాయతీకి ఉత్తమ అవార్డు

**రాష్ట్రవ్యాప్తంగా మూడు గ్రామ పంచాయతీలు ఎంపిక**

**తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఉత్తమ అవార్డు ఎంపిక**

**మంత్రి కొండా సురేఖ పంచాయతీ కార్యదర్శి పగడాల రమ్య కు బహుమతి ప్రధానం**



ప్రభాతవార్త ముదిగొండ :

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం హైదరాబాదులోని తెలంగాణ పబ్లిక్ కమిషన్ భవనంలో తెలంగాణ కాలుష్య నివారణ మండలి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పచ్చదనం పరిశుభ్రత పాటించి తడి చెత్త పొడి చెత్త సేకరించి సేంద్రియ ఎరువులు తయారీ పై గ్రామ పంచాయతీలకు బహుమతులు అందించారు. రాష్ట్రవ్యాప్తంగా మూడు గ్రామ పంచాయతీలు ఎంపిక కాగా ఖమ్మం జిల్లాలోని ముదిగొండ మండలం మేడేపల్లి గ్రామ పంచాయతీ ఎంపిక అయింది. పచ్చదనం పరిశుభ్రత పై గ్రామపంచాయతీలో తడి చెత్త పొడి చెత్త సేకరించి వర్మి కంపోస్ట్ సేంద్రియ ఎరువుల తయారీ పై గ్రామపంచాయతీలో ప్లాస్టిక్ నివారణ మొక్కల పెంపకం పై మేడేపల్లి గ్రామపంచాయతీని జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినో త్సవ సందర్భంగా తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఎంపిక చేయగా రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా మేడేపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి పగడాల రమ్య ఉత్తమ అవార్డు ప్రశంస పత్రాన్ని అందుకున్నారు.

ఈ సందర్భంగా ప ం చా య తీ కార్యదర్శి రమ్య మా ట్లా డు తూ తెలంగాణ కాలుష్య నివారణ మండల ఆధ్వర్యంలో మేడేపల్లి గ్రామపంచాయతీ ఉత్తమ అవార్డు అందుకోవటం ఎంతో సంతోషదాయకమని మేడేపల్లి గ్రామపంచాయతీలో తడి చెత్త పొడి చెత్త సేకరణ వర్మి కంఫర్ట్ సింగిల్ యూస్ ప్లాస్టిక్ నివారణ మొక్కల పెంపకం పై ప్రత్యేక శ్రద్ధ వహించామని అన్నారు. పచ్చదనం పరిశుభ్రత పై ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు అందుకోవటం మేడేపల్లి గ్రామ ప్రజల సహకారం కూడా ముఖ్యంగా ఉందని ఆమె అన్నారు. జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్, లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ, డిపిఓ ఆశాలత, డి ఆర్ డి ఏ పి.డి. సన్నాసయ్య, ఎంపీడీవో ఎంపీవో వాల్మీకి ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు అందుకునేందుకు వారు కృషి చేశారని ఆమె తెలిపారు. ఉత్తమ అవార్డు అందించిన మంత్రి కొండా సురేఖ తెలంగాణ కాలుష్య నివారణ మండలి వారు మేడేపల్లి గ్రామపంచాయతీ ప్రజలు పంచాయతీ కార్యదర్శి పగడాల రమ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.





# ఆశాస్త్రీయంగా డివిజన్ ల విభజన

**- జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**

కొత్తగూడెం టౌన్, జూన్ 5 – ప్రభాతవార్త:

కొత్తగూడెం కార్పొరేషన్ లో డివిజన్ ల విభజన ఆశాస్త్రీయంగా ఉందని జైభీమ్ రావ్ భారత్ పార్టీ(జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ విమర్శించారు. గురువారం పార్టీ కార్యాలయంలో జరిగిన అసెంబ్లీ సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ



సుమారు 1,34,019 మంది జనాభా కలిగిన కార్పొరేషన్ లో 60 డివిజన్ లు చేయాలనే ప్రభుత్వ జీ.ఓ ప్రకారం ప్రతీ డివిజన్ కు 2200 ఓట్లు, 2400 ఓట్ల వరకు ఒక డివిజన్ చేయాలి కానీ అలా కాకుండా 2000 ఓట్ల లోపు కూడా డివిజన్ లను చేయడం జరిగిందని కొంతమంది నాయకులు వారికి అనుకూలంగా కొన్ని డివిజన్ లను,ప్రతిపక్ష నాయకులు బలంగా ఉన్న డివిజన్ లలో వేరేగా చేసి రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డారని ఆరోపించారు.ఎదురు,ఎదురుగా ఇండ్లు ఉన్నవారిని రెండు డివిజన్ లు చేశారని,గతంలో ఉన్న కొన్ని జనరల్ వార్డులను రిజర్వేషన్లు మార్చాలనే దురుద్దేశంతో ఒకే సిరీస్ ఇంటి నెంబర్లు ఉన్న డివిజన్ లను రెండు డివిజన్ లుగా చేసి రిజర్వేషన్లు మార్చేలా కుట్రలు చేశారని ధ్వజమెత్తారు.సుజాతనగర్ లోని 42వ డివిజన్ లో నర్సింహసాగర్,వేపలగడ్డ,మంగపేట,లక్ష్మీదేవిపల్లి గ్రామాలు భౌగోళికంగా వేరు,వేరు ప్రాంతాలను కలిపి డివిజన్ చేశారని ఇది సరైన విధానం కాదన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంధం మల్లికార్జున రావు,జిల్లా ఉపాధ్యక్షుడు మాలోత్ వీరు నాయక్,అసెంబ్లీ అధ్యక్షుడు సాయి,నున్న శివ చౌదరి,పూణెం మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రబోడులో ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాల పంపిణి

**రాజకీయాలకు అతీతంగా పథకాలు**

కారేపల్లి : జూన్ 5 ప్రభాతవార్త



సింగరేణి మండలం ఎర్రబోడులో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ధృవీకరణ పత్రాలను ప్రముఖ న్యాయవాది నర్సింగ్ శ్రీనివాసరావు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గురువారం అంద చేశారు. ఎర్రబోడు పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ధృవీకరణ పత్రాలను పంపిణి చేశారు. ఈసందర్భంగా న్యాయవాది నర్సింగ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎర్రబోడు గ్రామపంచాయతీలో రాజకీయాలకు అతీతంగా పేద్కలెన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లతో పాటు ప్రభుత్వ పధకాలను అందిస్తూ అదర్శంగా నిలుస్తుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులది ఇది మొదటి జాబితా మాత్రమేనని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పధకాలు అందేలా చేయటం జరుగుతుందన్నారు. గ్రామాభివృద్ధికి గ్రామపంచాయతీ ప్రజల సహకారం ఎంతో ఉందన్నారు. ఇదే ఐక్యతతో అభివృద్ధిలో ఆదర్శంగా నిలవటం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో కారేపల్లి సొసైటీ మాజీ చైర్మన్ ఈసాల నాగేశ్వరరావు, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కడియాల సుధాకర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు భూక్యా వెంకన్న, బోజడ్ల వెంకట్రావు, తమ్మిశెట్టి యాలాద్రి, కొండ జ్యోతిబాసు, కనికరపు నాగయ్య, గాదె ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి.. జేసీ

కొణిజర్ల జూన్ 05 ప్రభాత వార్త :



భూ సమస్యల సత్వర పరిష్కారానికై నిర్వహిస్తున్న రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని అడిషనల్ జాయింట్ కలెక్టర్ (రెవిన్యూ) శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం కొనిజర్ల మండల పరిధిలో పెద్ద మునగాల గ్రామంలో నిర్వహిస్తున్న రెవిన్యూ సదస్సును ఆకస్మిక తనిఖీ చేసి,దరఖాస్తుల నమోదు,రెవిన్యూ రికార్డులను పరిశీలన చేసి ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి ప్రజల ముందుకు తెచ్చిన భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కరించడానికి సమాయత్తమై రెవెన్యూ యంత్రాంగాన్ని సిద్ధపరిచి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి ఆ తదనంతరం ప్రతి ఒక్కరి భూమిని సర్వే చేసి భూ సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని ఇట్టి సదావకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరినారు. కాగా మునగాల రెవిన్యూ సదస్సులో 419 దరఖాస్తులు, గుండ్రాతి మడుగు రెవిన్యూ లో 87 దరఖాస్తులు వచ్చాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి తహసీల్దార్ జి.రాము, సీనియర్ అసిస్టెంట్ యాదగిరి,ఆర్ఐలు సిహెచ్ రమేష్, టి అశోక్ కుమార్, రెవిన్యూ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.



# బక్రీద్ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలి

**సీఐ తిరుపతిరెడ్డి, ఎస్సై సాయికుమార్**

కామేపల్లి, జూన్ 5 ప్రభాతవార్త :

బక్రీద్ పండుగను శాంతియుతంగా జరుపుకోవా లని సింగరేణి రూరల్ సీఐ బి.తిరుపతి రెడ్డి, స్థానిక ఎస్సై బి.సాయి కుమార్ కోరా రు. కామేపల్లి పోలీస్ స్టేషన్లో గురువారం బక్రీద్ వేడుకలు నిర్వాహణ పై నిర్వహించి న శాంతి కమిటీ సమావేశంలో వారు ప్ర సంగించారు.శాంతియుత వాతావరణం లో పండుగను జరుపుకునేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.నిబంధ నలకు అనుగుణంగా నడుచుకోవాలను కోరారు.విఘాతం కల్పిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సంద ర్భంగా హెచ్చరించారు.ఈ సమావేశంలో రాజకీయ పార్టీల నాయకులు భూక్య శ్రీను నాయక్, జర్పల రామారావు, జర్పల కృష్ణ, జాలే శ్రీను యాదవ్, మల్లెంపాటి బసవ య్య, పోలూరి రామచంద్రయ్య, భాగం రంగారావు, పగిడిపల్లి సతీష్, దారావత్ బాలు నాయక్, శంసుద్దీన్, పోలీస్ సిబ్బం ది, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొ న్నారు.



# పండితాపురం లో గౌడ ఆత్మగౌరవ సభ ప్రచార కరపత్రాలు ఆవిష్కరణ

**గౌడ కమ్యూనిటీ హాల్ శంకుస్థాప న కార్యక్రమాన్ని విజయవంతం చేయండి**

**ముత్యం రామకృష్ణ, మట్టా ఉప్పలయ్య పిలుపు**

కామేపల్లి, జూన్ 5 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం పండితాపురం గ్రా మంలో గురువారం ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు.ముత్యం రామకృష్ణ గౌడ్ మట్టా ఉప్పలయ్య గౌడ్, బంధం శ్రీనివాస్ గౌడ్,మేకపోతుల మహేష్ గౌడ్ ల ఆధ్వ ర్యంలో ఈ నెల 9న రఘునాథపాలెం లో నిర్వహిస్తున్న గౌడ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన, గౌడ బిడ్డల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం కోరుతూ రూపొందించిన ప్రచార కరపత్రా లను ఆవిష్కరించారు.ఆయా కార్యక్రమా లకు గౌడ కులస్తులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఈ సందర్భం గా వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో ఆ సంఘం నాయకులు తొండల ము త్తయ్య గౌడ్, మేకపోతుల రామూర్తి గౌడ్, బొమ్మగాని.నాగేశ్వర్ రావు గౌడ్, పల్లె ఉ పేందర్ గౌడ్,బొమ్మగాని ఉపేందర్ గౌడ్ , అన్నంతుల శ్రీను గౌడ్,దొడ్ల మల్లేష్ గౌడ్ , జలగం వెంకటేశ్వర్ గౌడ్,బొమ్మగాని ఉ పేందర్ గౌడ్, బోయిన పెల్లి మల్లయ్య గౌడ్ ,బొమ్మగాని పిచ్చయ్య గౌడ్, అనంతు ల ఉప్పలయ్యగౌడ్, బొమ్మగాని నాగేంద్ర బాబు గౌడ్,బూరుగడ్డ లాలయ్య గౌడ్, నీలం వెంకన్న గౌడ్,బొంగాని ఆంజనే యులు గౌడ్ ,కేశగాని వెంకన్న ,బంధం శ్రీను గౌడ్ లతో సమావేశం ఏర్పాటు చేసి శంకుస్థాపన ప్రచార బాధ్యతలు తీసుకొని అందర్నీ కూడా సభకు తరలించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం ప్రచార కమిటీ టీం సభ్యులు కత్తి నెహ్రూ గౌడ్, గుడిద శ్రీనివాస్ గౌడ్ ,మార్కం లింగయ్య గౌడ్ ,గాదె వెంకట్ నారాయణ గౌడ్ బొంగని ఆంజనేయులు, గోకర ఉపేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్‌కు కేబినేట్ ఆమోదం

- కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి ఆర్థిక వేత్త, మాజీ ఆర్‌బిఐ గవర్నర్ పేరు
- సీఎంకు మంత్రి తుమ్మల ధన్యవాదాలు
- ఆనందోత్సాహాల్లో ఉమ్మడి జిల్లా ప్రజలు

కొత్తగూడెం, జూన్ 5 – ప్రభాతవార్త: కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయానికి మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీగా నామకరణం చేస్తూ తెలంగాణ మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఈ మేరకు గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే కాంగ్రెస్ సర్కారు మైనింగ్ కళాశాలను అప్ గ్రేడ్ చేస్తూ యూనివర్సిటీగా మార్చింది. ఇపుడు మరో ముందడుగు వేసి యూనివర్సిటీకి , ప్రముఖ ఆర్థిక వేత్త, భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గారి పేరును ఖరారు చేసింది. క్యాబినెట్ నిర్ణయం పట్ల రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మరియు మంత్రిమండలి సభ్యులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సహజ వనరులు, మినరల్స్ ఉన్న భద్రాద్రి కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయం కు భారత ప్రధాని పేరు నామకరణం చేయడంతో దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు లభించనుంది. దీంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఆనందోత్సాహాలు వెల్లివిరుస్తున్నాయి.

**– 300 ఎకరాల్లో విశ్వవిద్యాలయం....**

సింగరేణి స్కూల్ ఆఫ్ మైన్స్ దేశంలోనే ఎక్కడా లేని విధంగా 300 ఎకరాల్లో విశ్వవిద్యాలయం రూపు దిద్దుకుంది. అత్యున్నత ప్రమాణాలతో వేలాది మందికి విద్య ఉపాధి అవకాశాలకు కేంద్రంగా మారింది. ప్రస్తుతం ఈ మైనింగ్ కళాశాల మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయంగా రూపాంతరం చెందడంతో వేలాది మంది యువ శాస్త్రవేత్తల ఇక్కడి నుంచే దేశ భవిష్యత్తుకు బాటలు వేయనున్నారు. నాగరికతతో పాటు పెరుగుతున్న జనాభా అవసరాలు తీర్చడంలో సహజ వనరులు కీలక పాత్ర పోషించనుంది. ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయంలో వివిధ కోర్సులను అమలుతో జాతీయస్థాయిలో కార్యకలాపాలు విస్తరించే అవకాశం ఉంది. ప్రపంచంలోనే ఇలాంటి విశ్వవిద్యాలయం ఒక అమెరికాలో మాత్రమే ఉన్నది.



**– యూనివర్సిటీలో అందించనున్న కోర్సులు...**

యూజీ బీఎస్సీ ప్రోగ్రాంలో ఎన్విరాన్‌మెంటల్ సైన్సెస్, జియోఫిజిక్స్, జియోకెమిస్ట్రీ, పీజీ ఎంఎస్సీ ప్రోగ్రాంలో జియోలజీ, ఎన్విరాన్‌మెంటల్ సైన్సెస్, జియోఫిజిక్స్, జియోకెమిస్ట్రీ, పీహెచ్‌డీ ప్రోగ్రాంలో యూజీసీ నిబంధనల ప్రకారం కోర్సులను అందించడంతో పాటు ఇప్పటికే బి.టెక్ ప్రోగ్రాంలో ఉన్న మైనింగ్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్సెస్ అండ్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలలో ప్రతి కోర్సులో 60 సీట్ల చొప్పున మొత్తం 780 సీట్లతో విద్యనందించడం జరుగుతుంది.

**– మంత్రి తుమ్మల కృషి....**

మైనింగ్ కళాశాలను విశ్వవిద్యాలయంగా మార్చడంలో మంత్రి తుమ్మల కృషి అపారం. అలాగే మన్మోహన్ సింగ్ పేరు నామకరణం చేయడం పట్ల మంత్రి తుమ్మల ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అపర చాణిక్యుడిగా...అభివృద్ధి ప్రధాతగా, విజన్ కలిగిన నేతగా జిల్లాలో మంత్రి తుమ్మలకు ప్రత్యేక గుర్తింపు ఉంది. అభివృద్ధిలో పట్టు వదలని విక్రమార్కుడిలా పనిచేయడం ఆయన నైజం. ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు ఉమ్మడి రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు, ప్రత్యేక వ్యవహార శైలి కలిగిన మంత్రి తుమ్మల అభివృద్ధికి తొలి ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి ప్రధాతగా పేరు ప్రఖ్యాతలు సంపాదించారు. ఏజెన్సీ ప్రాంతమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధి కోసం అహర్నిశలు ఆయన శ్రమిస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం మైనింగ్ కళాశాలను అప్డేట్ చేసి ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయంగా మార్చడంలో కీలక భూమిక పోషించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఖ్యాతిని దేశవ్యాప్తంగా చాటేలా విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటుకు ముఖ్యమంత్రిని ఒప్పించి కృతకృత్యులయ్యారు.

**– యువతకు ఉద్యోగం...**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మహర్దశ పట్టనుంది. మైనింగ్ కళాశాలను ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీగా మంజూరు చేయడంతో ఈ ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. వేలాదిమంది విద్యార్థుల ఉన్నత చదువులకు అవకాశాలు లభించడంతో పాటు శాస్త్రవేత్తలుగా తయారుచేసే అవకాశాలు ఉన్నాయి. ఎర్త్ సైన్సెస్ వర్సిటీతో జియో కెమిస్ట్రీ, జియో ఫిజిక్స్, ప్లానెట్రీ జియాలజీ, జియో మేరపాలజీ, స్ట్రక్చర్ జియాలజీ, ఖనిజ శాస్త్రం, పర్యావరణ భూగర్భ శాస్త్రం వంటి విభిన్న కోర్సులు అందుబాటులోకి రానున్నాయి.

**– దేశ స్థాయిలో ఖ్యాతి...**

భద్రాద్రి కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ విద్యాలయానికి అన్ని వనరులు అవకాశాలతో పాటు దేశస్థాయిలో ప్రత్యేక గుర్తింపు లభించనుంది. భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పేరును ఖరారు చేయడంతో ప్రపంచవ్యాప్తంగా భద్రాద్రి కొత్తగూడెం పేరు మారు మ్రోగనుంది. కొత్తగూడెంలో బొగ్గుతో పాటు అన్ని సహజ వనరులు ఉన్నాయి. దక్షిణ భారతదేశంలో ఖనిజనిధిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు పేరుంది. ఎర్త్ సైన్స్ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు అన్ని అనుకూల వసతులు ఈ జిల్లాలో ఉన్నాయి. నేషనల్ హైవేకి సమీపంలో 300 ఎకరాల్లో ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తున్నారు. ఈ విశ్వవిద్యాలయానికి సమీపంలో మినీ స్టీల్ ప్లాంట్, నవభారత్ లిమిటెడ్ , ఫెరో ఎల్లాయి, ఫెర్రో మెగ్నీషియం, విద్యుత్ ప్లాంట్ ఉన్నాయి. విద్యుత్ ప్లాంట్లు కూడా మరో 300 మెగావాట్ల సామర్థ్యాన్ని పెంచేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ ప్రాంతానికి సమీపంలో ఐటీసీ పేపర్ బోర్డ్, హెవీ వాటర్ ప్లాంట్ ఉన్నాయి. ఈ ప్రాంతానికి 20 కిలోమీటర్ల దూరంలో విమానాశ్రయాన్ని ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపారు. త్వరలో ఈ కల నెరవేరనుంది. రోడ్డు మరియు రైలు రవాణా మార్గాలు ఈ ప్రాంతానికి అతి సమీపంలో ఉన్నాయి. 35 కిలోమీటర్ల దూరంలో గోదావరి నది ప్రవహిస్తుంది. దీనివల్ల భవిష్యత్తులో నీటి ఇబ్బందులు ఉండవు.

# నేటి నుంచి సింగరేణిలో ప్లాస్టిక్ వినియోగంపై సంపూర్ణ నిషేధం

- ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా సీఎండీ ఎన్.బలరామ్ ప్రకటన

కొత్తగూడెం, జూన్ 5 – ప్రభాతవార్త: ఈ ఏడాది ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా "ప్రపంచ వ్యాప్తంగా ప్లాస్టిక్ కాలుష్యానికి ముగింపు పలుకుదాం" అనే నినాదం తీసుకున్నారని, దీనిని అనుసరిస్తూ సింగరేణి హైదరాబాద్ కార్యాలయం తో పాటు సింగరేణి లోని అన్ని ఏరియాల్లో ప్లాస్టిక్ వాడకాన్ని సంపూర్ణంగా నిషేధిస్తున్నట్లు సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్. బలరామ్ సంచలన ప్రకటన చేశారు. ముఖ్యంగా ప్లాస్టింగ్ బాటిల్స్ను మొత్తానికే వినియోగించొద్దని స్పష్టం చేశారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో గురువారం ఆయన ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటి తన సందేశమిచ్చారు. సింగరేణి సంస్థలో ఇప్పటికే పలు రకాల పర్యావరణహిత చర్యలు చేపడుతున్నామని, కొన్నిచోట్ల ప్లాస్టిక్‌ను వాడటం మానేశారని ,అయినప్పటికీ ఈ ఏడాది ఇచ్చిన ప్రపంచ పర్యావరణ నినాదాన్ని అనుసరించి సింగరేణి కార్యాలయాలు, గనులు, డిపార్ట్




మెంటులలో ప్లాస్టిక్ తో తయారుచేసిన బాటిల్స్, ప్లేట్లు, వస్తువులు తదితరాలపై ఇక సంపూర్ణ నిషేధం విధిస్తున్నట్లు ప్రకటించారు. సంస్థలోని అధికారులను, కార్మికులు, ఉద్యోగులు దీనికి సహకరించాలని కోరారు. తమ ఇంటి వద్ద కూడా ప్లాస్టిక్ వాడకాలను తగ్గించాలని సూచించారు.పర్యావరణం పట్ల అభిమానంతో తాను ఇప్పటికే సింగరేణి వ్యాప్తంగా 19 వేల మొక్కల్ని నాటానని, దీనిని స్ఫూర్తిగా తీసుకొని సంస్థ డైరెక్టర్లు, ఇతర కార్మికులు కూడా మొక్కలు నాటడం ప్రారంభించారని ఇది ఎంతో సంతోషకరమన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం 3 మొక్కలు నాటాలని, అటువంటి ఆసక్తి గల వారికి సింగరేణి సంస్థ ఉచితంగా మొక్కలు పంపిణీ చేస్తుందని తెలిపారు. మూడు దశాబ్దాల క్రితం సింగరేణి ప్రాంతాల్లో ఎండాకాలం 50 డిగ్రీలకు పైబడి ఉష్ణోగ్రతలు నమోదు అవుతుండేవని, సింగరేణి సంస్థ విస్తారంగా మొక్కలు నాటిన కారణంగా, ఆ మొక్కలు అడవులుగా పెరిగి వాతావరణ ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు పడిపోయాయని పేర్కొన్నారు. సింగరేణి సంస్థ కు ఒడిశా రాష్ట్రంలో నైనీ బొగ్గు గని ఉన్న అంగుల్ ప్రాంతంలో 50 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నట్లు స్థానికులు తెలియజేశారని చెప్పారు కనుక అక్కడ కూడా పెద్ద ఎత్తున మొక్కలు నాటడానికి సింగరేణి సంస్థ సంసిద్ధమవుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్ ) ఎస్ డీ ఎం. సుభాని, జనరల్ మేనేజర్ (మార్కెటింగ్ ) ఎన్.వి. రాజశేఖర్ రావు, ఇంకా వివిధ విభాగాల ఉన్నతాధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. పర్యావరణం పై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన వారికి ఛైర్మన్ బహుమతుల్ని అందజేశారు. అలాగే కార్యక్రమం లో పాల్గొన్న ఉద్యోగులకు జ్యూట్ బ్యాగుల్ని పంపిణీ చేశారు.

## రైతుల భూమి సమస్యలు పరిష్కరించేందుకు భూభారతి కార్యక్రమం:

### జిల్లా కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్

వైరా,మే05,ప్రభాతవార్త:



రైతుల భూమి సమస్యలు పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వ భూభారతి కార్యక్రమం చేపట్టిందని జిల్లా కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ అన్నారు. ఖమ్మం జిల్లా వైరా మండలం పూసలపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన భూభారతి రెవెన్యూ సదస్సులో జిల్లా కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల భూములపై ఏ సమస్యలు ఉన్నా భూభారతి రెవెన్యూ సమస్యల ద్వారా సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాసరావు, ఆర్ఐ శ్రీకాంత్, స్థానిక రైతులు గాలి శ్రీనివాసరావు, మచ్చా వెంకటేశ్వరరావు, సతీష్, మట్టూరి నాగేశ్వరరావు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్తగూడెం ఏరియాలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు...

- ప్రతిజ్ఞ చేసిన జీఎం, అధికారులు

రుద్రంపూర్, జూన్ 5 – ప్రభాతవార్త:



కొత్తగూడెం ఏరియా జీఎం కార్యాలయ ఆవరణలో గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కొత్తగూడెం ఏరియా జీఎం షాలేం రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జీఎం మాట్లాడుతూ... ప్రపంచవ్యాప్తంగా ప్లాస్టిక్ కాలుష్యాన్ని ముగింపు పలుకుదాం " అనే నినాదంతో ఈ ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం అని అన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించుకోవాలని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది అలాగే సింగరేణి సంస్థ వనమహోత్సవం కార్యక్రమం ద్వారా అనేక మొక్కలను నాటడం జరుగుతుందని తద్వారా వాతావరణ కాలుష్యాని తగ్గించి, వాతావరణం సమతుల్యానికి తోడ్పాటు కలుగుతుందని తెలియజేశారు. ప్రతి ఉద్యోగి తమ వ్యక్తిగత కర్తవ్యం గా తప్పక మొక్కలను నాటాలని, నాటిన మొక్కలకు కావాల్సిన పరిరక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. ముందు తరాలు ఈ కాలుష్యం మరియు భూతాపం నుండి ఉపశమనం పొందాలంటే పర్యావరణాన్ని రక్షించాలని తెలియజేశారు. చుక్క – చుక్క కలిస్తే నే సముద్రం ఔతుందని ప్రతిఒక్కరు తమ భాధ్యత గా భావించి పర్యావరణాన్ని పరిరక్షించినప్పుడే మన భావి తరాల వారు క్షేమంగా ఉండగలరని దానికి అందరూ సహకరించాలని ఈ కార్యక్రమంలో భాగంగా ఉద్యోగులకు పిలుపునిచ్చారు. అలాగే ఈ సంవత్సరంలో వన మహోత్సవంలో భాగంగా 85 హెక్టార్ల లో మూడున్నర లక్షల పైబడి మొక్కలను నాటుతున్నామని తద్వారా వాతావరణం లో కార్బన్ డయాక్సైడ్ తగ్గించి ఆక్సిజన్ శాతాన్ని పెంచడంలో సహకరిస్తుందని అన్నారు అలాగే గౌరవనీయులు సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం గారు సింగరేణి ఏరియాలలో భూ జలాలను పెంచడంలో భాగంగా నీటి బిందువు జలసింధు అనే బృహత్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది ఇందులో దాదాపుగా 60 పైగా చెరువుల నిర్మాణం చేయాలని నిర్దేశించారు అందులో కొత్తగూడెం ఏరియాకు 8 చెరువులను నిర్మించాలని నిర్దేశించారు. ఇట్టి నిర్మాణ పనులను కొత్తగూడెం ఏరియాలోని సత్తుపల్లి నందు నాలుగు, కొత్తగూడెం పరిసర ప్రాంతాలలో 4 చెరువులను నిర్మించుటకు స్థలాలను పరిశీలించి ఇట్టి చెరువుల నిర్మాణం చేశామని తెలియజేశారు. అలాగే పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గింపటలో భాగంగా అందరికీ జ్యూట్ బ్యాగ్ లను జీఎం గారు ఉద్యోగులకు, అధికారులకు, యూనియన్ ప్రతినిధులకు అందజేయడం జరిగింది.అదేవిధంగా కొత్తగూడెం ఏరియా లోని అన్ని గనులు మరియు డిపార్ట్మెంట్లలో సంబంధిత అధికారులు ఆయా గనుల ఉద్యోగస్తులతో పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞచేయించారు.ఈ కార్యక్రమంలో జీఎం తోపాటు కొత్తగూడెం ఏరియా గుర్తింపు సంఘం ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ వి. మల్లికార్జున్ రావు, ప్రాతినిధ్య సంఘం ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, అధికారుల సంఘం ట్రెజరర్ వై.వి.రావు, ఎస్ఓటు జీఎం జీవి కోటిరెడ్డి, ఏజీఎం( ఫైనాన్స్ ) కే. హన సుమలత, ఏరియా ఎన్విరాన్మెంట్ ఇంచార్జ్ టి.సత్యనారాయణ, డీజీఎం (ఐఈడి) ఎన్.యోహాన్, మేనేజర్ క్వాలిటీ మదన్ మోహన్, పర్చేస్ డిపార్ట్మెంట్ ఇంచార్జ్ బి. మాధవ్, సీనియర్ పిఒలు మజ్జి మురళి, జి. సంఘమిత్ర, ఏరియా ఎస్టేట్ ఆఫీసర్ బి. శౌర్యా , జీఎం ఆఫీస్ ఫిట్ సెక్రటరీలు కే.సౌజన్య, సిహెచ్. సాగర్ ఇతర శాఖాధిపతులు, అధికారులు మరియు జీఎం కార్యాలయ సిబ్బంది, యూనియన్ ప్రతినిధులు, కాంట్రాక్ట్ వర్కర్స్ పాల్గొన్నారు.

# మొక్కల పెంపకం ప్రణాళికాబద్ధంగా చేపట్టాలి

**కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**కోతులకు ఆహారమైన పండ్లు, కూరగాయల మొక్కలను అటవీ ప్రాంతంలో పెద్ద ఎత్తున పెంచాలి**

**వన మహోత్సవం పై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం, జూన్ 05, ప్రభాత వార్త :**
ఖమ్మం జిల్లాలో వన మహోత్సవం క్రింద నిర్దేశించుకున్న లక్ష ్యం మొక్కల పెంపకం ప్రణాళికాబద్ధంగా చేపట్టి, పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్!!ముజమ్మిల్ ఖాన్!!తెలిపారు. గురువారం కలెక్టరెట్ కాన్ఫరెన్స్ హాల్లో వన మహోత్సవం కార్యక్రమంపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, డి.ఎఫ్.ఓ. సిద్దార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి సమీక్షి ంచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్!! ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని నేడు జిల్లాలో అనేక చోట్ల మొక్కలు నాటడం జరిగిందని అన్నారు.!!మంత్రి ఆదేశాల మేరకు!!అర్బన్ పార్క్, ఇతర పల్లె ప్రకృతి వనాలలో ప్లాస్టిక్ వాడకం పూర్తి స్థాయిలో తగ్గించాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఈ సంవత్సరం ప్రభుత్వం వన మహోత్సవం క్రిం!!ద35.32 లక్షల మొక్కలు నాటే లక్ష ్యం నిర్దేశించారని అన్నారు. ప్రతి శాఖల వారు తమకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలని అన్నారు.!!గత 10 సంవత్సరాలలో నాటిన మొక్కలు, వాటి సర్వేయల్ రేట్ వివరాలతో కూడిన నివేదిక అందించాలని కలెక్టర్ తెలిపారు. జూన్ నెలలో ముందస్తుగా మొక్కలు నాటేందుకు సైట్ లను జియో కోఆర్డినేట్స్ తో కలిపి గుర్తించాలని అన్నారు. ఉపాధి హామీ పథకం క్రింద నర్సరీలలో పెంచిన మొక్కలను వనమహోత్సవం క్రింద నాటాలని అన్నారు.!!మనం ఏ ప్రాంతంలో ఎటువంటి మొక్కలు నాటితే సర్వేయల్ రేట్ అధికంగా ఉంటుందో ప్రణాళికాబద్ధంగా చేయాలని అన్నారు. గత మూడు సంవత్సరాలలో ఎక్కడ ప్లాంటేషన్ చేశాము అక్కడ చనిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటడం, మొక్కలకు ట్రీ గార్డ్స్ ఏర్పాటు చేయడం వంటి చర్యలు తీసుకోవాలని!! అన్నారు.!! కోతుల బెడద కారణంగా అటవీ ప్రాంతంలో పండ్ల మొక్కలు, కూరగాయల మొక్కలు పెద్ద ఎత్తున పెంచాలని, జాతీయ రహదారులు, సీతారామ ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు కెనాల్స్, ఇతర నీటిపారుదల ప్రాజెక్టు కెనాల్స్ స్థలంలో మొక్కలు నాటాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో అనుకూలంగా ఉన్న స్థలంలో మంకీ ఫుడ్ కోర్ట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.!!ప్లాస్టిక్ కవర్ల నివారణకు క్లాత్ బ్యాగ్ వినియోగించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ వనమహోత్సవం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్, క్లాత్ బ్యాగులను ఆవిష్కరించారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకుని కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ సమావేశంలో జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జ్యోతి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి విజయలక్ష్మి ్మి, జిల్లా ఇరిగేషన్ అధికారి వెంకట్రాం, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేందర్ రెడ్డి, ఇడి ఎస్సి కార్పొరేషన్ నవీన్ బాబు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 17 లోగా బెస్ట్ అవైలబుల్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలి

**ఐటిడిప ప్రాజెక్ట్ అధికారి రాహుల్**

**ఖమ్మం, విద్యా విభాగం జూన్ 5, ప్రభాత వార్త**
జూన్ 17 లోగా బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ నందు 3వ, 5వ, 8వ తరగతుల ప్రవేశం కొరకు గిరిజన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఐటిడిప ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 202526 సంవత్సరానికి ఖమ్మం జిల్లాకు చెందిన బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో అర్హులైన గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు ప్రవేశం అందిస్తున్నామని, 3వ తరగతి విద్యార్థులకు (29) సీట్లు, 5వ తరగతి విద్యార్థులకు (14) సీట్లు, 8వ తరగతి విద్యార్థులకు (14) సీట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ప్రవేశ దరఖాస్తు గడువు జూన్ 17 తో ముగుస్తుందని, ఆసక్తి గలవారు దరఖాస్తు చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జూన్ 20న ప్రాజెక్టు అధికారి అధ్యక్షతన ఐటీడీఏ భద్రాచలం ఆఫీసు నందు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులను తరగతి వారీగా లాటరీ పద్ధతిన ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఒక కుటుంబం నుంచి ఒకరు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు చేయు విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం పట్టణ ప్రాంతాల్లో రెండు లక్షల రూపాయలు, గ్రామీణ రూ.లక్ష యాభై వేల లోపు ఉండాలని అన్నారు. దరఖాస్తుకు కుల, నివాస ధృవీకరణ పత్రం, గత సంవత్సరం చదివిన పాఠశాల స్టడీ సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలు జత చేయాలని, జూన్ 17 సాయంత్రం ఐదు గంటల లోపు ఉప సంచాలకులు, గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయం, రూమ్ నెంబర్ ఎస్ 30, జిల్లా కలెక్టరేట్ ఖమ్మం నందు దరఖాస్తులను సమర్పించాలని ఐటిడిప ప్రాజెక్ట్ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## గురుకుల మహిళా డిగ్రీకళాశాలలో అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

**ఖమ్మం విద్యా విభాగం, జూన్5, ప్రభాత వార్త:**
ఖమ్మం రూరల్ మండలం, మద్దుల పల్లి గ్రామం లోని ఎస్ బి సి ఇ కాంప్లెక్స్ లో గల ఖమ్మం సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో 202526 విద్యా సంవత్సరానికి గాను బి.ఏ, బి.కాం, బి.ఎస్సీ మొదటి సంవత్సరం డిగ్రీ కోర్సులో( ఇంగ్లీష్ మీడియం)ప్రవేశాల కోసం అర్హత కలిగిన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. కె శ్రీనివాస్ శర్మ తెలిపారు. డిగ్రీ మొదటి సంవత్సరం అడ్మిషన్ కోసం మహిళా అభ్యర్థులు తెలంగాణ ఇంటర్మీడియెట్ బోర్డ్ లేదా ఇతర గుర్తింపు పొందిన బోర్డుల ద్వారా నిర్వహింపబడిన ఇంటర్మీడియెట్ (10+2) పరీక్ష 2025 లో ఉత్తీర్ణత పొంది ఉండాలి. గ్రామీణ ప్రాంత అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.1,50,000/ మించకుండా, పట్టణ ప్రాంత అభ్యర్థుల వార్షిక ఆదాయం రూ.2,00,000/ మించకుండా ఉండాలని ప్రిన్సిపాల్ డా. శర్మ తెలిపారు. కళాశాల లో బి.ఏ;లో (హిస్టరీ, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్,) బి కాం లో (కంప్యూటర్ అప్లికేషన్స్) (బిజినెస్ ఎనలిటిక్స్) బి.ఎస్సీ లో (ఎం.పి.సి) (ఎం.పి.సి.ఎస్) (ఎం.ఎస్.సి ఎస్) (ఎం.బి.జెడ్.సి) (బి.జెడ్.సి)కోర్సులు అందుబాటులో ఉన్నాయని కాగా ఛాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టం కింద ఉపాధి అవకాశాలు గల కోర్సులను సైతం ఎంపిక చేసుకోవొచ్చు నని ప్రిన్సిపాల్ తెలిపారు. అభ్యర్థులు కళాశాల లో అందుబాటులో ఉన్న దరఖాస్తునకు పదవ తరగతి మార్కుల మెమో( అటెస్టెడ్), ఇంటర్మీడియెట్ మార్కుల మెమో( అటెస్టెడ్), 01.01.2025 తర్వాత సంబంధిత తహసీల్దార్ చే పొందిన ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం, ఐదు పాస్ పోర్ట్ ఫోటోల ను జతపరిచి 23.06.2025 సా.4 గం ల లోగా కళాశాల ప్రిన్సిపాల్ కార్యాలయం లో అందజేయాలని ప్రిన్సిపాల్ తెలిపారు. అడ్మిషన్లు పూర్తిగా మెరిట్ ప్రాతిపదికన, రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను అనుసరించి ఇవ్వబడుతా యని కళాశాల ప్రిన్సిపాల్ డా కె శ్రీని వాస్ శర్మ తెలిపారు. సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థలు నాణ్యమైన విద్యనంది స్తున్నాయని అడ్మిషన్ పొందిన విద్యార్థికి ఉచిత పౌష్టికాహారం, వసతి, పుస్తకాలు, స్టేషనరీ, దుస్తులు సొసైటీ యే సమకూరుస్తుందని, డిగ్రీ అనంతరం ప్లేస్మెంట్ అవకాశాలు కూడా కల్పిస్తున్నామని విద్యార్థులు ఈ అవకా శాన్ని సద్వినియోగ పర్చుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

## నేడు జాబ్ మేళా నిర్వహణ

**జిల్లా ఉపాధి అధికారిణి మాధవి**

**ఖమ్మం, జూన్ 5, ప్రభాత వార్త :**
ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నిరుద్యోగ యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించుటకు నేడు (జూన్ 6న) శుక్రవారం ఉదయం 10.00 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎసాఫ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లో బ్రాంచ్ మేనేజర్, కస్టమర్ సర్వీస్ ఎగ్జిక్యూటివ్, అసిస్టెంట్ కస్టమర్ సర్వీస్ ఎగ్జిక్యూటివ్, కస్టమర్ సర్వీస్ మేనేజర్ సంబంధిత ఖాళీల ఉద్యోగాలకు 18 నుండి 35 సంవత్సరాల వయస్సు, ఇంటర్, డిగ్రీ అర్హత గల పురుష అభ్యర్థులు అర్హులని, ఇట్టి ఉద్యోగ ఖాళీలు ఖమ్మం, సూర్యాపేట జిల్లాల యందు ఉన్నాయని, ఎంపికైన వారికి వేతనం 15 వేల నుండి 35 వేల వరకు ఉంటుందని తెలిపారు. మొత్తం 54 ఉద్యోగ ఖాళీల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.




**ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్**



## నావికాదళం సబ్ లెఫ్టినెంట్ అధికారిగా అబూబకర్....

**బాధ్యతల స్వీకరించిన ఖమ్మం వాసి**

**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి జూన్ 5 :**
స్థానిక శుక్రవార్ పేటకు చెందిన మహ్మద్ అబూబకర్ రెండు రోజుల క్రితం భారత నావికా దళంలో సబ్ లెఫ్టినెంట్ అధికారిగా బాధ్యతలు స్వీకరించారు . కృషి పట్టుదల తో ఉన్నత శిఖరాలకు ఎదిగిన అబూబకర్ లు పలువురు అభినందిస్తున్నారు. అతడి తండ్రి గౌస్ వృత్తిరీత్యా ప్రైవేట్ ఎలక్ట్రిషన్. అబూబకర్ పదో తరగతి వరకు ఖమ్మం నగరంలోని ఆక్స్ఫర్డ్ స్కూల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి , ఇంటర్మీడియట్ విఖారబాదులో గల హైదరాబాద్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎక్సెన్స్ కాలేజ్ లో చదివారు. అనంతరం ఇంజనీరింగ్ హైదరాబాద్ బంజారాహిల్స్ లోని ముఫకంజా కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (ఎంజేసీఈటీ) నుండి 2022 సివిల్ ఇంజనీరింగ్ లో ఉత్తీర్ణత సాధించారు. అటు చదువుతోపాటు క్రీడల్లోనూ అబూబకర్ తనదైన ప్రతిభను చూపించారు. ఆటలన్న పోటీలన్న ముందుండేవాడు .అదే తత్తం అతన్ని లక్ష్యాన్ని చేరుకునేలా చేసింది . అబూబకర్ సర్వీసెస్ సెలక్షన్ బోర్డ్ (ఎస్ ఎస్ బి) లో అర్హత సాధించారు. కేరళలోని ఎజిమ లలోని ఇండియన్ నావల్ అకాడమీలో కఠిన మైన శిక్షణ పొందారు. ఈ సంవత్సరం మే 31న పాసింగ్ అవుట్ పెరేడ్ లో పాల్గొన్న ఆయన నావికాదళంలో అధికారిగా చేరారు. అనుకున్న లక్ష్యాన్ని సాధించడానికి అవసరమైన కఠోర శ్రమ , ఒకవైపు చదువుతో పాటు మరోవైపు క్రీడల్లోనూ రాణించడం వల్లనే తనకు ఈ అవకాశం లభించిందని అబూబకర్ పేర్కొన్నారు .తన జీవిత ప్రస్థానంలో స్కూలు , కళాశాల యాజమాన్యాల ప్రోత్సాహం ఎంతో ఉందన్నారు. అదేవిధంగా తన ఎదుగుదల , అనుకున్న లక్ష్యం చేరుకునే విషయంలో తల్లిదండ్రులు తనకు మార్గదర్శకులుగా వ్యవహరించారని తెలిపారు. జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని దానిని సాధించేందుకు అనుక్షణం కృషి పట్టుదలతో శ్రమిస్తే అనుకున్నది సాధించ గలం అన్నారు .యువత సైతం తన ఆలోచనలను సుసాధ్యం చేసుకోవడానికి అవసరమైన లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా అబూబకర్ కు తల్లిదండ్రులు ,ఉపాధ్యాయులు,బంధువులు, మిత్రులు, స్నేహితులు శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు.

## శ్రీ షిర్డీ సాయిబాబా మందిరంలో బాబా వారికి ప్రత్యేక హారతులు

**ఖమ్మం కల్చరల్ జూన్ 5 ప్రభాతవార్త:**
ఖమ్మం నగరం విజయనగర్ కాలనీ బైపాస్ రోడ్ శ్రీ షిర్డీ సాయిబాబా మందిర 18వ వార్షికోత్సవం సందర్భంగా గురువారం ఉదయం బాబావారికి కాకడ హారతి , మంగళ తోరణాలంకరణ , బాబావారికి అభిషేకాలు , మధ్యాహ్నం బాబావారికి మధ్యాహ్న హారతి , అనంతరం మహా అన్నదానం , సాయంత్రం బాబా వారికి సంధ్య హారతి , సాయిబాబా భజన , రాత్రి బాబావారికి శేజ హారతి తదితర కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆలయ చైర్మన్ ఫణీభట్ల రాజలింగయ్య సిద్ధాంతి పేర్కొన్నారు . సుమారుగా 2500 మంది భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు . ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శ్రీమతి రోహిణి సత్యనారాయణ , మాజీ కార్పొరేటర్ మచ్చ నరేందర్ , భాగం హేమంతరావు , బి రెడ్డి నాగచంద్ర రెడ్డి , జనరల్ సెక్రటరి పెంట్యాల వెంకటనర్సయ్య , జాయింట్ సెక్రటరి చంద్ర వీరభద్రరావు , క్యాషియర్ అప్పారావు , సభ్యులు మండెపూడి కృష్ణయ్య , దొడ్డా నరసింహారావు , భూక్యా భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.




# పర్యావరణ పరిరక్షణే ధ్యేయం

**- మణుగూరు ఏరియాలో పర్యటించిన డైరెక్టర్(పీఅండ్‌పీ) కె.వెంకటేశ్వర్లు**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 5 :*

పర్యావరణ పరిరక్షణే సింగరేణి సంస్థ ధ్యేయమని సింగరేణి సంస్థ డైరెక్టర్(పీపీ) కె.వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన గురువారం మణుగూరు ఏరియాలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా తొలుత ఆయన పీకేఓసీ-2 గనిని సందర్శించి వ్యూపాయింట్ ద్వారా బొగ్గు ఉత్పతినత ప్రక్రియను పరిశీలించారు. అనంతరం పర్యావరణ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా బంగ్లాస్ ఏరియాలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ.. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ఇప్పటివరకు 16231ఎకరాల్లో 5.47కోట్ల మొక్కలు నాటినట్లు, పర్యావరణ పరిరక్షణకు పెద్దఎత్తున కృషిచేస్తున్నట్లు తెలిపారు. ప్రతిఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి జీఎం లక్ష్మీపతిగౌడ్, మణుగూరు ఎఫ్‌డీవో ఎస్డీ మక్సూద్ మోయిద్దీన్, జీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, జీఎం(సీఎస్‌పీ) తిరుమలరావు, ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, ఇంజనీరు ఆర్.శ్రీనివాస్, ఏజీఎం(ఈఅండ్‌ఎం) కేశవరావు, ఏజీఎం(ఐఈడీ) కె.వెంకట్రావు, డీజీఎం (ఫైనాన్స్) అనురాధ, పీకేఓసీ ఇంజనీరు వీరభద్రు డు, డీజీఎం(కేసీహెచ్‌పీ) మదన్ నాయక్, పీకేఓసీ-2 మేనేజర్ సురేష్‌కుమార్, సెక్యూరిటీ ఆఫీసర్ కె.శ్రీనివాస్, ఫారెస్ట్ మేనేజర్ అభిలాష్, పర్యావరణ అధికారి జె.శ్రీనివాసరావు, ఎస్ఈ పాత్రుడు, సోమ ప్రవీణ్‌కుమార్, బాబుల్‌రాజ్, స్వప్న, సింగు శ్రీనివాస్, ఎఫ్ఆర్‌వో ఉపేందర్, బీట్ ఆఫీసర్ అజ్మీరా శాంతి తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో వచ్చేవ్యాదులపై అవగాహన కల్పించాలి

**- మణుగూరు మండల సమన్వయ సమావేశంలో అధికారులు**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 5 :*



వర్షాకాలంలో వచ్చే వ్యాధులపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని మణుగూరు మండల సమన్వయ సమావేశంలో అధికారులు నిర్ణయించారు. గురువారం స్థానిక పీహెచ్‌సీలో మున్సిపల్, పంచయతీరాజ్, వైద్యఆరోగ్యశాఖల సంయుక్త ఆధ్వర్యంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధికారులు మాట్లాడుతూ.. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజల్లో వ్యాదులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. నీటిద్వారా, కీటకాల ద్వారా, జంతువుల వలన వచ్చే వ్యాధులపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించి వ్యాధుల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ప్రతిగ్రామంలో హెల్త్‌క్యాంపులు ఏర్పాటుచేయాలన్నారు. శానిటేషన్ మెరుగుపరిచేందుకు అవసరమైన అన్నిచర్యలు తీసుకోవాలన్నారు. సంబంధితశాఖలు సమన్వయంతో ముందస్తుగా కార్యచరణ తయారుచేసుకొని అమలుచేయాలన్నారు. ఈ సమావేశంలో మెడికల్ ఆఫీసర్ నిషాంత్‌రావు, ఎంపీడీవో శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, ఎంపీవో వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

**– పర్యావరణ పరిరక్షణపై అవగాహన**

మణుగూరు మండలం తోగ్గూడెం గ్రామంలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. తొలుత ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అమృత సరోవర్ ట్యాంకు వద్ద మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ, మండల పరిషత్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 5 :*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా కొండాపురం సీఎస్‌పీ రైల్వే ట్రాక్ సమీపంలో సింగరేణి సివిల్ రైల్వే కాంట్రాక్టు కార్మికుల ఆధ్వర్యంలో గురువారం నూతనంగా నిర్మించిన ఆలయంలో భవానీమాత విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. జీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, కేసీహెచ్‌పీ డీవైజీఎం మదన్‌నాయక్‌లు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు పాత్రుడు, కిరణ్, కార్మికులు గురుమూర్తి, ఆంగోత్ మంగీలాల్, కె.రవికుమార్, రజబ్‌అలీ, సాంబశివరావు, రామకృష్ణ, శివరామకృష్ణ, వెంకటేశ్వర్లు, వినయ్‌కుమార్, గోపి, రవికుమార్, నాగరాజు, సంపత్, గురుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతిఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలి

**- మణుగూరు గిరిజన సంక్షేమ గురుకుల(బాలుర) డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రవి**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 5 :*



ప్రతిఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని మణుగూరు గిరిజన సంక్షేమ గురుకుల(బాలుర) డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రవి అన్నారు. ఆయన గురువారం కళాశాల ఆవరణలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పర్యావరణాన్ని కాపాడుకునేందుకు ప్రతిఒక్కరు కృషిచేయాలని, ఇంటి అవసరాలకు వాడే వస్తువులను ప్లాస్టిక్ బదులు నార వస్తువులు ఉపయోగించుకోవాలన్నారు. తొలుత పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఎఫ్ఆర్‌వో ఉపేందర్, ఏవో కృష్ణ, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సంఖ్య పెంపొందించే లక్ష్యంగా బడిబాట కార్యక్రమం

**ఎంఈఓ కొమరం నాగయ్య**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 5 :*



ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల హాజరు సంఖ్యను పెంచేందుకు ప్రతియేటా నిర్వహించే ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని 2025 26 విద్యాసంవత్సరానికి గాను జూన్ 6 19వ తేదీ వరకు మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి కొమరం నాగయ్య గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. విద్యార్థుల సంఖ్య పెంచేందుకు వివిధ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. జూన్ 6వ తేది మొదటి రోజున అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో గ్రామసభలు నిర్వహించనున్నారు. గ్రామ సభలకు విద్యార్థుల తల్లిదండ్రులతో పాటుగా గ్రామ ప్రజలను సైతం ఆహ్వానించి విద్యార్థులసంఖ్య పెంపుకై వారి నుంచి సలహాలు, సూచనలు తీసుకోవాలని ఉపాధ్యాయులను కోరారు. సర్కారు బడుల్లోని వసతులు, నాణ్యమైన బోధన గురించి ప్రజలకు వివరించనున్నారు. విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ కమిటీలు ప్రత్యేక చొరవ చూపాలని ఆయన కోరారు.

## మణుగూరులో ప్రదర్శన

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 05:*



ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మణుగూరు ప్రథమ శ్రేణి జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు ఆధ్వర్యంలో గురువారం పర్యావరణాన్ని పరిరక్షి ంచాలని కోరుతూ మణుగూరు పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెజిస్ట్రేట్ కె సూరి రెడ్డి, న్యాయవాదులు సర్వేశ్వరరావు, సరస్వతి, సాంబ, పోలీస్,ఫారెస్ట్, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు

*చెన్నారావుపేట, జూన్ 5, ప్రభాతవార్త*

మండలంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ మేరకు గ్రామీణ పేదరిక నిర్మూళన సంస్థ ఉపాధిహామి గ్రామపంచాయతీ మండల పరిషత్‌ల ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు చేపట్టారు. పరిసరాలను పరిశుభ్రం చేయడం, ప్లాస్టిక్ నివారణతో పాటు మొక్కలు నాటడం, పర్యావరణాన్ని కాపాడాలంటూ ప్రతిజ్ఞ చేయడం వంటి పనులు చేపట్టారు. అనంతరం పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం ముక్కెర ఈశ్వర్, ఏపీవో అరుణ, మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ నరేందర్, సీసీలు కట్టయ్య, సుజాత, మంజుల, మాణిక్యం తదితరులు ఉన్నారు.

**–నేడు పర్యావరణంపై పోటీలు...**

కాగా ఈ వేడుకను పురస్కరించుకొని నేడు స్నేహ సంఘాల బాలికల యువతుల కోసం పోటిలు నిర్వహిస్తున్నట్లు ఎపిఎం ఈశ్వర్ తెలిపారు. స్నేహ సంఘాల సమ్మర్ క్యాంపు ముగింపులో భాగంగా పర్యావరణంపై డ్రాయింగ్, చిత్రలేఖనం పోటిలు నిర్వహిస్తున్నందున ఈ అవకాశాన్ని బాలికలు, విద్యార్థులు వినియోగించుకోవాలన్నారు. గెలుపొందిన వారికి ఈ నెల 10న బహుమతుల పంపిణి ఉంటుందన్నారు.

## ఇండ్లను మంజూరి చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

*చెన్నారావుపేట, జూన్ 5, ప్రభాతవార్త*

పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరి చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని మాజీ ఎంపిపి కేతిడి వీరారెడ్డి అన్నారు. మండలంలోని జల్లి గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందించి భూమిపూజ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నాలుగు విడుతల్లో ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరి చేస్తుందన్నారు. గత ప్రభుత్వాలు ఇండ్ల మంజూరికి మొండి చేయి చూపారన్నారు. ఇవేకాకుండా సంక్షేమ అభివృద్ధి పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే సాధ్యం అవుతాయన్నారు. నాయకులు తొగరు చెన్నారెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు బాలునాయక్, తదితరులున్నారు.

# ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే కోరం

**ఇల్లందు, జూన్ 5, ప్రభాతవార్త:**

రాష్ట్రంలోని ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజారోగ్యమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలన లక్ష్యమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. ఇల్లందు పట్టణంలో 20 మంది లబ్ధిదారులకు రూ. 6.70 లక్షలు, మండలంలో 54 మంది లబ్ధిదారులకు రూ. 16.49 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. అనారోగ్యానికి గురై ఆర్థిక స్తోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నిరుపేదలకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా కలిగిస్తుందన్నారు. ప్రజాపాలన ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ యంపిపి మండల రాము, నియోజకవర్గ నాయకులు మడుగు సాంబమూర్తి, భోళ్ల సూర్యం,



నాయకులు గందె సదానందం, నాయకులు పులి సైదులు, జాఫర్, సుదర్శన్ కోరి, ఇబ్రహీమ్, సువర్ణపాక సత్యనారాయణ, తాటి బిక్షం, మున్నా, వారా రవి, నాగార్జున, మాజీ సర్పంచ్ లు పాయం స్వాతి, కల్తీ పద్మ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రకృతిని కాపాడాలి..



**ఇల్లందు అర్బన్, జూన్ 5, ప్రభాతవార్త:**

ప్రస్తుత సమాజంలో ప్రతి మనిషి ప్రకృతిని కాపాడాలని ఇల్లందు ఏరియా ఎస్ఓటూ జియం రామస్వామి అన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వహణ, ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ గనులు, విభాగాలతో పాటు జియం కార్యాలయంలో అధికారులు, సిబ్బంది కలిసి పర్యావరణ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవావరణ వ్యవస్థ పునరుద్ధరణ అనే నినాదంతో సింగరేణి వ్యాప్తంగా పర్యావరణ దినోత్సవం నిర్వహిస్తుందని పేర్కొన్నారు. మన చుట్టు ఉన్న పర్యావరణాన్ని కాపాడడంలో మనవంతుగా పరిసరాలతో పాటు మన మనసులను శుద్ధి చేసుకోవాలని సూచించారు. మనందరం పీల్చే గాలి స్వచ్ఛంగా ఉండేలా చుసుకోవాలని అందుకే చెట్లను విరివిగా నాటి వాటిని సంరక్షించుకోవాలన్నారు. మనం నిత్యం వాడే వస్తువులలో ప్లాస్టిక్ ను సాధ్యమైనంతగా దూరంగా ఉంచాలని, పర్యావరణ రహిత సమాజాన్ని రాబోయే తరానికి అందించడానికి అందరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎజియం (ఐఈడి) గిరిధర్ రావు, ఏరియా ఇంజనీర్ ఆర్వి. నరసింహరాజు, డిజియం (పర్సనల్) జివి. మోహన్ రావు, డిజియం సివిల్ రవికుమార్, పర్యావరణ అధికారి ధనుంజయ రెడ్డి, ఫైనాన్స్ మేనేజర్ మధుబాబు, పర్చేస్ అధికారి దిలీప్, నాణ్యత అధికారి రామదాసు, యూనియన్ ప్రతినిధులు జె. వెంకటేశ్వర్లు, లచ్చిరామ్, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# జవహర్ నగర్ లో ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన ఏఎంసీ చైర్మన్

**సత్తుపల్లి జూన్ 5 ప్రభాత్ వార్త**

సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని జవహర్ నగర్ కాలనీలో నివసిస్తున్న పేద ప్రజలుగత పది ఏళ్ల నుంచి సరైన ఇల్లు లేక పేదలు పడుతున్న ఇబ్బందులను ఎన్నికల సమయంలో స్వయంగా చూసి తనను గెలిపించండి పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తానని ఆరోజు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్లు ప్రభుత్వం ద్వారా ఏకంగా 41 ఇందిరమ్మఇల్లు మంజూరు చేయించి ఆనాడు పేదలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. ఎమ్మెల్యే దంపతులు సూచన మేరకు జవహర్ నగర్ లో గురువారం





సాయంత్రం ఏఎంసీ చైర్మన్ దోమ ఆనందబాబు మంజూరైన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. మా సమస్యలను అర్థం చేసుకొని మాకు సకాలంలోఇల్లు ఇచ్చిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు దంపతులకు ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబులకు జవహర్ నగర్ కాలనీవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ పవన్ వార్డు ఆఫీసర్ రాజేశ్వరి ఎన్ ఎస్ యు ఐ మండల ప్రెసిడెంట్ దోమ దీపక్, తన్నీరు శ్రీను శ్రీపాటి శ్రీనివాస్ సిరిగిరి శోభన బాబు గుంజ నాగరాజు రాఘవేంద్రరావు చిట్టిబాబు షేక్ హుస్సేను ఇందిరమ్మ కమిటీ సభ్యులు లబ్ధిదారులు హాజరైన వారిలో ఉన్నారు.

# క్రికెట్ పోటీల్లో లక్ష్మీగణపతి పెయింటర్స్ జట్టు విజయం

**కొత్తగూడెం టౌన్, జూన్ 5 – ప్రభాతవార్త:**

రామవరం లో గత 12 రోజులుగా నిర్వహిస్తున్న ఎన్ అండ్ ఆర్ ఫామ్ ల్యాండ్, మాయాబజార్ షాపింగ్ మాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్లేజ్ బాల్ క్రికెట్ సన్ ప్రీమియర్ లీగ్స్ లో భాగంగా 7 జట్లు పోటా పోటీగా జరిగిన సమరం లో శ్రీ లక్ష్మీగణపతి పెయింట్స్ టీమ్ విజేత గా నిలిచింది. రన్నర్ గా డాక్టర్ బి ఎస్ రావు టైటాన్స్ సొంతం చేసుకుంది.ఈ యొక్క బహుమతి ని ఎన్ అండ్ ఆర్ ఫామ్ ల్యాండ్ రామకృష్ణ చేతుల మీదుగా అందజేశారు. రామకృష్ణ మాట్లాడుతూ ఈ 12 రోజులు జరిగిన టోర్నమెంట్ చాలా హోరా హోరిగా గా జరిగాయి. ఈ టోర్నమెంట్ ని చూడటానికి చాలా మంది పెద్దలు, చిన్న పిల్లలు, అధికారులు, డాక్టర్స్ వచ్చారు. చాలా సంతోషం గా వుంది అని చెప్పారు. ఈ యొక్క టోర్నమెంట్ విజేతలకి, రన్నర్ లకి నగదు బహుమతి కాకుండా క్రికెట్ చూడటానికి వచ్చిన ప్రతి ఒక్కరికి వారి దగ్గర ప్లాట్ కొన్నవారికి ధర తగ్గిస్తామని చెప్పారు. శ్రీలక్ష్మీ గణపతి పెయింట్స్ కెప్టెన్ చల్లగుండ్ల నరేష్ కుమార్ మాట్లాడుతూ మా



టీమ్ అందరు సహకరించి నాకు ఈ విజయాన్ని అందిచ్చారు. నన్ను నమ్మి నాకు ఫ్రాంచిజ్ ఇచ్చిన క్రాంతి మరియు శ్రీలక్ష్మీ గణపతి పెయింట్స్ వారికి ధన్యవాదములు.మేనేజమెంట్ గొల్లపల్లి అశోక్ మాట్లాడుతూ ప్రతి రోజు అందరు కష్టపడి ఈ టోర్నమెంట్ ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేశారు. చల్లగుండ్ల నరేష్ నేను ప్రతి రోజు ఉదయం ఆరు గంటల నుండి పని చేస్తేనే ఈ టోర్నమెంట్ సక్సెస్ చేశారు. మళ్ళీ జనవరి లో టోర్నమెంట్ ప్లాన్ చేస్తున్నాము ఇంకా ఎక్కువ టీమ్ రావాలని ఫోన్ లతో కాకుండా క్రిడా మైదానంలో మీ యొక్క ప్రతిభ చాటలని చెప్పారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# మైనారిటీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

**ఇల్లందు, జూన్ 5, ప్రభాతవార్త:**



పట్టణంలోని మైనారిటీ గురుకుల కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభమయ్యానని కళాశాల ప్రిన్సిపాల్ ముదస్సార్ హుస్సేన్ అన్నారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ యంపీసీ, బైపీసీ విభాగాలలో మైనారిటీ, నాన్ మైనారిటీలకు కొన్ని పరిమిత సీట్లు ఉన్నాయన్నారు. ఆసక్తి గల వారు నేరుగా మైనారిటీ కళాశాలకు వచ్చి దరఖాస్తు చేసుకోవాలని, తమ సర్టిఫికెట్లు అందచేయాలని కోరారు. ఇలాంటి అవకాశాన్ని ప్రతి పేద, మధ్య తరగతి వాళ్ళు సద్వినియోగం చేసుకువాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9666286874, 9866401175 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

# మొక్కలతోనే భవిష్యత్తు..

**ఇల్లందు టౌన్, జూన్ 5, ప్రభాతవార్త:**



ప్రతి ఒక్కరూ భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకొని మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తేనే భవిష్యత్తు అని ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రకా రెడ్డి కోరారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కోర్టు ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కలను నేషనల్ వాటికీ ప్రతి రోజు నీరు పోస్తూ వాటిని కాపాడడం వల్ల ప్రపంచంలో పర్యావరణాన్ని కాపాడుతూ ప్రజలతో పాటు జీవరాసులు బ్రతుకుతాయని, పల్లెలు, గ్రామాలు పచ్చదనంతో ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె. ఉమామహేశ్వరరావు, న్యాయవాదులు దంతాల ఆనంద్, పెద్దూరి వెంకట నర్సయ్య, కలవల సుధాకర్, సిహెచ్. నవీన్, పొన్నం. అనిల్, కోర్టు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అనాథలకు, వృద్ధులకు అన్నదానం

**కొత్తగూడెం టౌన్, జూన్ 5 – ప్రభాతవార్త:**



వైన్స్ షాప్ అసోసిషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గుర్రాల శ్రీనివాస రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకొని గురువారం పట్టణంలోని శ్రీ సత్య సాయి అనాథ ఆశ్రమంలో కేక్ కట్ చేసి అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం బస్టాండ్, రైల్వే స్టేషన్ ఆవరణలోని వృద్ధులకు, యాచకులకు ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బొనగిరి భారత్, ఎస్ కె. బాబా, సాయి చంద్ర, బన్నీ, ఎస్ కె.పాషా, నిఖిల్, నగేష్, నరేష్, శ్రీకాంత్, సాగర్, సూర్య, పండు, కిరణ్, వినయ్, తదితరులు పాల్గొన్నారు.



## పాపయ్య కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి పొంగులేటి

రఘునాథపాలెం జూన్ 5 ప్రభాత వార్త



మండలం చిమ్మపూడి గ్రామంలో గురువారం రాష్ట్ర రెవిన్యూ శాఖ గృహ నిర్మాణాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇటీవల మరణించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు జోనబోయిన పాపయ్య కుటుంబాన్ని పరామర్శించి కాంగ్రెస్ పార్టీ మీకు అన్ని విధాల అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ముస్లిం మైనారిటీ ఎస్కే ఖాదర్ సాహెబ్ పరిమిశెట్టి వీరబాబు వారి కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందచేశారు. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ మండల ఇన్చార్జ్ ఈర్లపూడి మాజీ సర్పంచ్ దేవ్ సింగ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏపీ ప్రెస్ అకాడమీ చైర్మన్ ను కలిసిన రామనారాయణ



ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి

ఆంధ్ర ప్రదేశ్ ప్రెసకాడమీ చైర్మ న్గా నియమితులైన ఆలపాటి సురేష్ కుమార్ పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా విజయవాడలో టి యు డబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోల రామనారాయణ గురువారం ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, మైనార్టీ ఎఫైర్స్ అడ్వైజర్ షరీఫ్ మహమ్మద్ అహ్మద్, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ రాయపాటి శైలజ, ఖమ్మం జిల్లా యూనియన్ నాయకులు నంచర్ల జనార్ధన చారి, చెరుకుపల్లి శ్రీనివాసరావు, ఏలూరి వేణుగోపాలరావు పాల్గొన్నారు. పుర ప్రముఖులు ఎన్ఆర్ఐలు వివిధ సంఘాల నాయకులు డాక్టర్లు లాయర్లు ఏపీయూడబ్ల్యూజే నాయకులు ఆయన ఘనంగా సన్మానించారు. ఇంత పెద్ద ఎత్తున తనకు జరిగిన సన్మానానికి ఎంతో ఆనందంగా ఉందని నా మీద పెట్టిన బాధ్యతను న్యాయం జరిగేలాకృషి చేస్తానని సురేష్ కుమార్ పేర్కొన్నారు

## కళాశాలలో కుమారుడి ప్రవేశం కోసం వెళుతూ ...తండ్రి తనయుడు దుర్మరణం...

క్రైమ్ ఖమ్మం జూన్ 5 ప్రభాతవార్త ;





కళాశాలలో తన కుమారుడి ప్రవేశం కోసంవెళుతూ లారీ ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే దుర్మరణం చెందారు, ఈ ఘో రోడ్డు ప్రమాదం ఖమ్మం నగరంలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్టీఆర్ సర్కిల్లో గురువారం చోటుచేసుకుంది, పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి, మహబూబాద్ జిల్లా . బూర్గంపాడు మండలం, దుబ్బ తండా కు చెందిన అజ్మీర బాల్య (55) అతని కుమారుడు సాయి కృష్ణ(19)తో కలిసి ఖమ్మం లోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు.



కళాశాల ప్రారంభం కావడంతో తన కుమారుడిని ద్విచక్ర వాహనంపై ఇంటి నుంచి బయలుదేరి ఖమ్మం చేరుకున్నాడు, కుమారుడని కళాశాలలో దించడానికి వీలుతున్న క్రమంలో ఈ విషాద ఘటన జరిగిందిరాపర్తి నగర్ వైపు నుండి ఎన్టీఆర్ సర్కిల్ వైపు వస్తుండగా శ్రీ శ్రీ సర్కిల్ వైపు వెళుతున్న లారీ అతివేగంతో ఢీకొంది , దీంతో లారీ కింద పడి తండ్రి కొడుకు అక్కడికక్కడే మృతి చెందారు, సంఘటన స్థలాన్ని పోలీసులు సందర్శించి శవ పంచినామా పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. ఈ ప్రమాదంలో తండ్రి కొడుకు మృతి చెందడంతో ఆ గిరిజన కుటుంబంలో విషాదఛాయలు అలముకున్నాయి, తల్లిదండ్రులు కుమారుడు మీద పెట్టుకున్న ఆశలన్నీ ఆవిరయ్యాయి, లారీ డ్రైవర్ శైలేష్ సేలంగా గ్రామం లాతూర్ జిల్లా మహారాష్ట్ర కు చెందిన వ్యక్తిగా గుర్తించారు. టూ టౌన్ ఇన్స్పెక్టర్ బొమ్మెర బాలకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## ప్రపంచ పర్యావరణ దినోత్సవ ర్యాలీ



అశ్వారావుపేట అర్బన్, జూన్ 5 ప్రభాతవార్త:

అశ్వారావుపేట అటవీశాఖ ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవంనునిర్వహించారు. ఈ సందర్భంగా అటవీ రేంజర్ మురళి ఆధ్వర్యంలో 202526ఎన్విరాన్మెంట్ థీమ్ (ప్లాస్టిక్ నిర్మూలన, పర్యావరణాన్ని కాపాడుట )ను అనుసరించి ఫారెస్ట్ రేంజ్ ఆఫీస్ అశ్వారావుపేట అవరణలో పలు జాతులమొక్కలను నాటడం, ప్లాస్టిక్ నిర్మూలన చేయటం వంటి పనులు చేయడం జరిగింది.అదే విధంగా అశ్వారావుపేట నుండి భద్రాచలం రోడ్ వైపు గా పర్యావరణస్లోగాన్స్ చేస్తూ 2కెక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అటవీ రేంజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించండి మానవాళిని కాపాడండి




అశ్వారావుపేట రూరల్, జూన్ 5 ప్రభాతవార్త:

ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించండి మానవాళిని కాపాడండి అని కళాశాలఅసోసియేట్ డీన్ హేమంత్ కుమార్ సూచించారు. గురువారం స్థానిక వ్యవసాయకళాశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ ఉత్స వాలను ఘనంగా జరుపుకున్నారు. ఈక్రమంలో డీన్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం అదేవిధంగాప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి జరుగుతున్న నష్టాన్నివివరించారు. ప్లాస్టిక్ కి ప్రత్యామ్నాయంగా వినియోగించవలసిన పేపర్బ్యాగులు, జ్యూట్ బ్యాగులు, అదేవిధంగా వ్యవసాయ రంగంలో ప్లాస్టిక్వినియోగం వల్ల జరుగుతున్న అనర్థాలు వాటిల్ని తగ్గించడానికి చేపట్టవలసినచర్యలు గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది. డాక్టర్ విజయ్కుమార్ ప్లాస్టిక్ పదార్థాలు వినియోగించడం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలువాటికి ప్రత్యామ్నాయంగా ఉపయోగించవలసిన వస్తువుల గురించి వివరించారు. అనంతరం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకువివిధ రకాల పోటీలను నిర్వహించడం జరిగింది ఈ పోటీలో విజేత్కలైనవిద్యార్థులకు ప్రశంసా పత్రాలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్రాంప్రసాద్, మధుసూదన్ రెడ్డి, కోటేశ్వర్, నీలిమ, పావని, రమేష్చ్బరాన్సీ రాణి, నాగాంజలి, శిరీష, శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## సిఎంఆర్ఎఫ్ దరఖాస్తులు అందజేసిన ఎమ్మెల్యే జారె

దమ్మపేట, జూన్ 5 ప్రభాతవార్త:



హైదరాబాద్ లోని సెక్రటరి యేట్లో నియోజకవర్గానికి చెందిన సిఎంఆర్ఎఫ్ దరఖాస్తులను గురువారం అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణఅందజేశారు. అశ్వారావుపేట నియోజక వర్గంలోని దమ్మపేట, అశ్వారావుపేట, ములకలపల్లి, చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాలకు చెందిన పేదమధ్యతరగతి ప్రజల ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్యే జారెమానవతా దృక్పథంతో ముందడుగు వేస్తున్నారు. నియోజకవర్గంలోని ఐదు మండలాలలోఅనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయనిధి(సిఎంఆర్ఎఫ్) ద్వారా ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకోగ ఆన్లైన్ప్రక్రియను పూర్తి చేయించి హైదరాబాద్ ముఖ్యమంత్రి సహాయనిధి విభాగంలో 245అప్లికేషన్లను స్వయంగా అధికారులకు గురువారం అందజేశారు. సంబంధిత బాధితులకువీలైనంత త్వరగా సహాయం అందించాల్సిందిగా అధికారులను ఈ సందర్భంగా జారెకోరారు. పేద ప్రజలకు అవసరమైన సమయంలో అండగా ఉండడం ప్రజాప్రతినిధిగా తన బాధ్యతని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## సిపిఎం ఆధ్వర్యంలో సంఘీభావ నిధి సేకరణ

దమ్మపేట, జూన్ 5 ప్రభాతవార్త:



క్యూబా దేశంపై అమెరికా ఆర్థిక వాణిజ్య ఆంక్షలు విధించడం వలన ఆ దేశ పౌరులుఅనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని వారికి సంఘీభావంగా సిపిఎం మండలకమిటీ ఆధ్వర్యంలో సంఘీభావ నిధి సేకరిస్తున్నట్లు సిపిఎం మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు తెలిపారు. గురువారం దమ్మపేటలో సంఘీభావ నిధిసేకరించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యూబా సోషలిస్టు దేశంగా అవతరించిఅనేక రంగాల్లో దూసుకుపోవటానికి జీర్ణించుకోలేని అమెరికా అక్కడ జనజీవనంపైఆంక్షలు విధించటం సరికాదని అన్నారు. సంఘీభావ నిధి జిల్లా పార్టీకిపంపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు గద్దలక్ష్మీనారాయణ, రఘు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత : డా.నర్మదా

మునుగోడు జూన్ 05 ప్రభాత వార్త



పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, విధిగా అందరూ మొక్కలు నాటాలని మునుగోడు మండల వైద్య అధికారి డాక్టర్ నర్మదా అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పెంబల్ల జానయ్య ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మొక్కలు నాటే కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. తదనంతరం ఆమె మాట్లాడుతూ రోజురోజుకు మనం వాడే ప్లాస్టిక్ వ్యర్థ రసాయనాలతో గాలి నీరు నేల కలుషితమై పర్యావరణం క్షీణించి పోతుందన్నారు. వాటిని మనందరం సమిష్టి కృషితో రక్షించుకోవాల్సిన అవసరం ఉందని ఎందుకు చెట్లు నాటడమే పరిష్కార మార్గం అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మాధగోని నరేందర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి పందుల యాదయ్య, కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి కొండ మల్లేష్, దళిత మోర్చా మండల ఉపాధ్యక్షులు పెరమండ్ల రాము, నారగోని యాదయ్య,

# ప్రకృతి వైపరీత్యాల గురికాకుండా నివారణ చర్యలు చేపట్టాలి

-విపత్తు నిర్వహణ కమిటీలు ఏర్పాటు చేసుకోవాలి

-గ్రామాల్లో సమాచారం కోసం వాట్సాప్ గ్రూపు ఉండాలి ..మండల అధికారులు

కారేపల్లి జూన్ 5 ప్రభాతవార్త :



వర్షాకాలంలో ప్రకృతి వైపరీత్యాలకు గురికాకుండా గ్రామాల్లో వివిధ శాఖల సిబ్బంది నష్ట నివారణ చర్యలు చేపట్టాలని ఎంపీడీవో జి సురేందర్ అన్నారు. మండల పరిధిలోని అప్పాయి గూడెం గ్రామంలో గల రైతు వేదిక యందు గురువారం మండలంలోని వివిధ శాఖలకు సంబంధించి సిబ్బంది అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రకృతి వైపరీత్యాల నివారణ చర్యలపై మండల ప్రత్యేక అధికారి నవీన్ బాబు అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారి మాట్లాడుతూ రాబోవు వర్షాకాలంలో ప్రకృతి వైపరీత్యాలు వల్ల వచ్చే నష్టాలను ఎదుర్కొనుటగాను సంసిద్ధంగా ఉండాలని కోరారు. గత వరదలలో ఎక్కడ నీటి ప్రవాహం పెరిగి రాకపోకలకు ఇబ్బంది ఏర్పడిందో గుర్తించాలని సూచించారు. అదే విధంగా గ్రామాలలో నీటి నిలువలు నుండి ఇండ్లలోకి నీరు వచ్చిన వాటిని గుర్తించి వాటిని ఏ విధంగా ఎదుర్కొనవలెనో ప్రత్యేక ప్రణాళిక తయారు చేసుకొని అట్టి వాటిని ఎదుర్కొనుటకు సిద్ధంగా ఉండాల్సిందిగా కోరారు. అదే విధంగా గ్రామంలో ఒక వాట్సాప్ గ్రూపు ఏర్పాటు చేసుకుని అందులో గ్రామస్థాయి సిబ్బంది అనగా పంచాయతీ కార్యదర్శి అంగన్వాడీ టీచర్ ఆశ వర్కర్ గజ ఈతగాళ్లు ఫిషర్ మెన్ వివో సీసీలు యాడ్ చేసి మండల అధికారులను యాడ్ చేయుటకు ఆదేశాలు జారీ చేశారు. గ్రామస్థాయిలో ప్రకృతి వైపరీత్యాల నివారణ కొరకు గ్రామస్థాయి కమిటీ ఏర్పాటు చేసుకోవాల్సిందిగా సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ సింగరేణి పంచాయతీ కార్యదర్శులు అందరు శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ ప్రైవేటు భవనములు, ప్రహరీ గోడలు మొదలగు వాటిని గుర్తించి వాటి వివరములను మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు సమర్పించ వలసినదిగా తెలిపినారు. శిథిలావస్థలో ఉన్న ఇండ్లను గుర్తించి వాటిలో ఉన్న వారిని భారీ వర్షాలు వచ్చినపుడు ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అలాగే పశువులను కుడా సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ మాట్లాడుతూ వసతి ఏర్పాట్లు చేయవలసి ఉంటుందని తెలిపినారు. భారీ వర్షాలు వచ్చినపుడు పంచాయతీ కార్యదర్శులు ముందస్తు విపత్తు నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. మురుగు నీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవడంతోపాటు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించార. ఎమ్మార్వో సంపత్ కుమార్ మాట్లాడుతూభారీ వర్షాలు కురిసినప్పుడు వరదలు వచ్చినపుడు లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసి వారిని పునరావాస కేంద్రాలకు తరలించి వసతి ఏర్పాట్లు చేయవలసి ఉంటుందని అన్నారు. మండల వైద్యాధికారి సురేష్ మాట్లాడుతూ, పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసిన చోట మెడికల్ కిట్లు వారికి అవసరమైన మందులను సరఫారా చేస్తారని తెలిపారు వర్షపు నీటి ద్వారా వచ్చే అంటువ్యాధులు ప్రభలకుండా ప్రజలకు అవగాహన కల్పించవలసినదిగా, పంచాయతీ కార్యదర్శులకు, అంగన్వాడి సిబ్బందిని మరియు ఐసిడిఎస్ సిబ్బందిని కోరినారు. ఈ కార్యక్రమంలో మండల వెటర్నరీ అధికారి ఇందిర పి ఆర్ ఏ ఈ రాజశేఖర్ ఆర్డబ్ల్యూసీ ఏఈ నరేందర్ విద్యుత్ ఏఈ సుధాకర్ రెడ్డి ఇరిగేషన్ ఏఈ నాగయ్య ఏపీఓబి కోటేశ్వరరావు ఏపీఎం పి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.






## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

### పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం... భవిష్యత్తు తరాలను కాపాడుకుందాం

కామేపల్లి ఏ వో బి.తారా దేవి

కామేపల్లి, జూన్ 5 ప్రభాతవార్త:



పర్యావరణాన్ని పరిరక్షించుకొని భవిష్యత్ తరాలను కాపాడుకుందామని మండల వ్యవసాయ అధికారి భూక్యా తారా దేవి కోరారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కామేపల్లి మండలం బాసిత్ నగర్ గ్రామంలో గురువారం రైతు లు, వ్యవసాయ కూలీలు, గ్రామస్తులు, యువజనులతో కలసి మొక్కలు నాటారు. అనంతరం ఆమె మాట్లాడుతూ చేయి చేయి కలుపుదాం... ప్రతి ఒక్కరం మొక్క లు నాటుదాం అన్నారు. ఈ ప్రకృతిపై మనకి ఎంత హక్కు ఉందో దానిని పరిర క్షించాల్సిన బాధ్యత కూడా అంతకు మిం చి ఉన్నదని అన్నారు. మొక్కలు నాటడం సామాజిక బాధ్యత అన్నారు. పచ్చదనం పెంపొందించి ఆహ్లాదకరమైన వాతావర ణం అందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# భూభారతి చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

అవగాహన సదస్సులో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్

కామేపల్లి, జూన్ 5 ప్రభాతవార్త:



తెలంగా ణలో భూ సమస్యల పరిష్కారానికి ధరణి స్థానంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనేక అధ్యయ నాలు, సమీక్షలు జరిపి కొత్తగా తీసుకొచ్చి న భూభారతి చట్టం రైతుల భూ వివాదాల పరిష్కారానికి, ఈ చట్టం వలన ఎ న్నో ప్రయోజనాలు ఉన్నాయని మాజీ జెడ్పి టిసి,డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు.గురువారం కామేపల్లి మండలం బండిపాడు, రాయిగూడెం, రుక్కితండ లలో జరిగిన భూభారతి రెవి న్యూ చట్టం అవగాహన సదస్సులో పాల్గొ ని మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతుల సమస్యల కొరకు తీసుకువచ్చిన ధరణి చట్టం లో ఎన్నో సమస్యలు ఉన్నాయని, వాటి స్థానంలో ప్రతి సమస్యను పరిష్కరించడానికి, కొత్త గా భూభారతి చట్టాన్ని తెలంగాణలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని అంశాలను పరిశీలించి తీసుకొచ్చిందని, దీనివలన భూ వివాదాలు సులభంగా పరిష్కారం అయ్యే అవకాశం ఉందని, ప్రభుత్వ భూ ములను పరిరక్షించడానికి, కొన్ని దశాబ్దా లుగా పెండింగులో ఉన్న గ్రామకంఠం సమస్యలు కూడా ఈ చట్టంతో శాశ్వతంగా తీరనున్నాయని అన్నారు.పెండింగ్ లో ఉ న్న సాదా బైనామాల సమస్యలు పరిష్క రించి క్రమబద్ధీకరించడం జరుగుతుంద ని, ప్రతి వ్యక్తికి ఉన్నట్లే వారి భూమికి ఆ ధార్ నెంబర్ లాగా భూధార్ నెంబర్ కే టాయిస్తారని, కొత్త పాస్ బుక్కులు జారీ చేస్తారని, ప్రతి సర్వేనెంబర్ కు ఎంజాయ్ మెంట్ సర్వే చేసి ప్రతి నెంబర్ కు గూగు ల్ మ్యాప్ ద్వారా ట్యాగింగ్ వేసి భూమి సరిహద్దుల్ని కూడా నిర్ణయించే అవకాశం ఉందని, దాని వలన భూమి ఆక్రమించ బడటం గానీ, తప్పుడు రిజిస్ట్రేషన్ చేయ డం గానికి కూడా ఎలాంటి అవకాశం ఉండదని చట్టం యొక్క ప్రయోజనాలను వివరించారు.మీ దగ్గరకు వచ్చిన అధికా రులకు భూమికి ఎలాంటి సమస్యలు ఉ న్నా దరఖాస్తులు ఇవ్వాలని, పరిష్కారం కేవలం 60 రోజులలో లభిస్తుందని, గతం లో ఏర్పడిన ధరణి చట్టం కొంతమందికే ప్రయోజనం చేకూర్చిందని, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టం పారదర్శకంగా, శాశ్వత సమస్యలకు పరిష్కారం చూపిస్తుందని మల్లి బాబు యా దవ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ రఫీయుద్దీన్, రెవిన్యూ ఇన్స్పె క్టర్ విజయ, జూనియర్ అసిస్టెంట్ శ్యామ్ కుమార్, రికార్డ్ అసిస్టెంట్ కన్నమాల శ్రీ ను, రైతులు గుగులోతు రవి,ఉబ్బని నాగా ర్జున చిన్న పోయిన కృష్ణ,సత్తి చిట్టిబాబు, ఉబ్బని ప్రసాదు, చిన్న పోయిన సత్యం, కానబోయిన వెంకట్ రాములు, శివుడు తదితర రైతులు పాల్గొన్నారు.

## గీత కార్మికులతో సంక్షేమ పథకాలు వర్తింపజేయాలి

జిల్లా అధ్యక్షులు కత్తి నెహ్రూ గౌడ్

కారేపల్లి జూన్ 5 ప్రభాతవార్త



గీత కార్మికుల కుటుంబాలకు ప్రయోజనాన్ని ఆశించి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకా లను వర్తింపజేయాలని జిల్లా అధ్యక్షులు కత్తినెవరు గౌడ్ అన్నారు సింగరేణి మండలం మాదారం గ్రామంలో గురువారం గౌడ్ కులస్తుల ఆత్మీయ సమ్మేళనం సహపంక్తి భోజనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో నెహ్రు గౌడ్ మాట్లాడుతూకార్మికుల సంక్షేమం కోసం కాటమయ్య సేఫ్టీ కిట్లు ప్రమాద బీమా పథకం అమలు చేయాలన్నారు ప్రభుత్వ సొసైటీ సభ్యత్వాలు గీత కార్మికులకు అందజేయాలని అలాగే గౌడ సంఘం మండల కమ్యూనిటీ గదికి ఐదు గంటల భూమి కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. గౌడ కార్మికులకు మండలంలోని రెండు విభాగాలుగా ఐదు ఎకరాల భూమిని తాటి ఈత చెట్ల కొరకు కేటాయించాలని డిమాండ్ చేశారు.గ్రామం లో జరిగే పరిస్థితులు సమీక్షించారు మాదారం గ్రామంలో త్వరలోనే సర్వాయి పాపన్న విగ్రహం ఏర్పాటుగౌడ్స్ కుల దైవ మైన శ్రీ కంఠమహేశ్వరి, ఎల్లమ్మ దేవి ఆలయాన్ని నిర్మించాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కం లింగయ్య గౌడ్, గుడిద శ్రీనివాస్ గౌడ్,మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు బండి నాగేశ్వరావు గౌడ్, మోకు దెబ్బ జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం ఉపేందర్ గౌడ్, మోకు దెబ్బ జిల్లా కార్యదర్శి మర్రికంటే వెంకట్ గౌడ్, మండలాధ్యక్షుడు పోలగాని శ్రీనివాసరావు గౌడ్ మండల ఉపాధ్యక్షుడు కోయిల శ్రీనివాసరావు గౌడ్ గారు మాదారం గౌడ్స్ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## బాలపేట, కుర్నవల్లి గ్రామాల్లో భూభారతి రెవెన్యూ సదస్సులు


తల్లాడ, జూన్ 05, ప్రభాతవార్త



భూభారతి గ్రామ సభల్లో భాగంగా మూడవ రోజు బాలపేట, కుర్నవల్లి గ్రామాల్లో రైతుల నుండి దరఖా స్తులు స్వీకరించారు. కుర్నవల్లిలో 85 దరఖాస్తులు రాగా, బాలపేటలో 146 దరఖాస్తులు స్వీకరించారు. తహశీల్దార్ సురేష్‌కుమార్, డిప్యూటి తహశీల్దార్ స్టాలిన్, గిర్దావర్లు యం. భాస్కర్, ఎర్రి కృష్ణమూర్తి, ఖాజా మొయినుద్దీన్, సిబ్బంది వెంకటేశ్వర్లు, షేక్ రహీమ్, నరేష్, మీర్జా షరీఫ్, ఆపరేటర్ రవి, చిట్టెమ్మ, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## సుదా కృష్ణయ్యకు నివాళులు

తల్లాడ, జూన్ 05, ప్రభాతవార్త



మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో గురువారం నిర్వహించిన సుదా కృష్ణయ్య దశదిన కార్యక్రమానికి తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై కృష్ణయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దగ్గుల రఘుపతిరెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షులు ఎర్రి కృష్ణారావు, సొసైటీ డైరెక్టర్ గోవింద శ్రీను, కటికి కిరణ్‌కుమార్, భూక్యా అంజయ్య, జమాల్, బుచ్చిబాబు, దుగ్గిదేవర రవీంద్ర తదితరులు నివాళులర్పించారు.

# మొక్కలు నాటండి ... పర్యావరణాన్ని పరి రక్షించండి

## సత్తుపల్లిలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ర్యాలీ

## ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు

సత్తుపల్లి జూన్ 5 ప్రభాతవార్త

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సత్తుపల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో అమృత్2.0 లో భాగంగా ఉమెన్ ఫర్ ట్రీస్ కార్యక్రమం సందర్భంగా గురువారం సత్తుపల్లిలో మున్సిపల్ కమిషనర్ కె నరసింహం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు హాజరై ర్యాలీలో పాల్గొన్నారు. సత్తుపల్లి మున్సిపాలిటీ కార్యాలయం నుంచి రింగ్ రోడ్డు మీదగా ప్రధాన సెంటర్ నుంచి వేశ్య కాంతల చెరువు వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో అగ్రభాగాన ఎమ్మెల్యే దంపతులు హాజరు కాగా వారితో పాటు మున్సిపల్ కమిషనర్ కే నరసింహం వారి సిబ్బంది కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు హాజరు కాగా మొక్కలు పెంచండి పర్యావరణాన్ని పరిరక్షించండి, పచ్చదనం పరిశుభ్రత, మొక్కలు పెంచడం వల్ల సకాలంలో వర్షాలు






వస్తాయి, తదితర నినాదాలతో చెరువు వద్దకు ర్యాలీ చేరుకుంది. చెరువు కట్టమీద ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ దంపతులు చే మొక్కలు నాటారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మొక్కలు విరివిగా పెంచడం మూలంగా కాలుష్యాన్ని నివారించి పర్యావరణాన్ని పరిరక్షించిన వాళ్ళమవుతామని అన్నారు. మొక్కలు పెంచడం వలన సకాలంలో వర్షాలు రావడమే కాకుండా, తద్వారా రైతాంగం వివిధ రకాల పంటలో పండించుకోవటానికి వీలు కలుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. కాళీ ప్రదేశాల్లో ప్రభుత్వ స్థలాల్లో మొక్కలు ఇరువిగా నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని ఎమ్మెల్యే అధికారులకి ప్రజలకు కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె చెన్నారావు, డిసిసిబి డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు తోట సుజలా రాణి దూదిపాల రాంబాబు దొడ్డ శ్రీనివాసరావు కమల పాషా పింగళి సామేలు మున్సిపల్ ఏఈ సురేష్ మెప్మా సిబ్బంది బి నరేష్, ఆర్ వి ప్రసాద్, రిసోర్స్ పర్సన్స్ అమృత మిత్రాలు స్వయం సహాక సభ్యులు ఆఫీస్ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో నాయకులు హాజరైన వారిలో ఉన్నారు.




# సింగరేణిలో మొక్కలు నాటిన జిఎం

సత్తుపల్లి జూన్ 5 ప్రభాత్ వార్త :

ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా సత్తుపల్లి జలగం వెంగళరావు, కిష్టారం, ఓపెన్ కాస్ట్ గన్లలో కొత్తగూడెం సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఎం సాలెం రాజు గురువారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ జీవకోటి మనుగడకు ప్రతి ఒక్కరు ఇంటి పరిసరాల్లో ఖాళీ ప్రదేశాల్లో చెట్లను నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని ఆయన కోరారు. ప్లాస్టిక్ సంచులు వాడకాన్ని పూర్తిగా తగ్గించాలని, దీనికి బదులుగా గుడ్డ సంచులు జ్యూట్ సంచులను పేపర్ సంచులను సరుకులు తెచ్చుకోవటానికి వాడుకోవాలని ఉద్యోగులను జిఎం సాలెం రాజు కోరారు. ఈ కార్యక్రమంలో జె.వి.ఆర్ కిష్టారం ప్రాజెక్టు అధికారులు ఎన్విఆర్ ప్రహ్లాద్ ఎం వి నరసింహారావు కొత్తగూడెం ఏరియా రక్షణ అధికారి ఎం వెంకటేశ్వరరావు, జే వి ఆర్ ప్రాజెక్టు ఇంజనీరు డి శ్రీనివాసరావు సివిల్ ఎస్ ఈ ఏ రవికుమార్ సూపరిడెంట్ ఆఫ్ మైన్స్ రాజేశ్వరరావు ఏఐటి యు సి బ్రాంచ్ సెక్రటరీ ఎస్ సుధాకర్ పిట్ సెక్రటరీ జి నరసింహారావు ఐఎన్టీయూసీ ఫిట్ సెక్రటరీ ఎన్ రామారావు సంక్షేమ అధికారి కే దేవదాస్ ఆఫీస్ సిబ్బంది తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.



# విద్యార్థులకు లంచ్ బాక్స్ వితరణ ఇచ్చిన జిపి కార్యదర్శి

## విద్యార్థులకు అందజేసిన ఎమ్మెల్యే

సత్తుపల్లి జూన్ 5 ప్రభాత వా ర్త

సత్తుపల్లి మండలం కిష్టారం జిల్లా పరిషత్ హై స్కూల్లో పదవ తరగతి చదివిన విద్యార్థిని విద్యార్థులకు ఇటీవల ఎస్ ఎస్ సి బోర్డు ప్రకటించిన ఫలితాల్లో 500 మార్కులు పైబడి వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు వారిని ప్రోత్సహిస్తూ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎం వి రమణ ముందుకు వచ్చి సొంత ఖర్చులతో లంచ్ బాక్స్ లను వితరణగా అందజేశారు. కిష్టారం గ్రామంలో గురువారం జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయిదయానంద్ చేతుల మీదుగా విద్యార్థిని విద్యార్థులకు లంచ్ బాక్స్ లను అందజేశారు. మండల పరిధిలోని కిష్టారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించి పదవ తరగతి పరీక్షలో 500 మార్కులు పైబడి తెచ్చుకున్న మొగిలి.సంతోష్ (544), ఏ. ఉమా ప్రసాద్ (531), పాలకుర్తి జెస్సికా (520), షణ్ముఖ. నాగవరుణ్ (517), పి.హారిక (514) ఎన్.అమృత(513), ఎస్.విష్ణువర్ధన్ (512), ఎస్ కార్తీక్ (509) విద్యార్థిని విద్యార్థులకు గ్రామ పంచాయితీ కార్యదర్శి యం.వి రమణ తన సొంత ఖర్చులతో లంచ్ బాక్స్ లు వితరణగా ఇవ్వగా ఎమ్మెల్యే వీటిని విద్యార్థులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విధి నిర్వహణలో గ్రామ శ్రేయస్సు, అభివృద్ధికి కృషి చేస్తూ



విద్యార్థుల అభ్యున్నతికి సహకరిస్తూ గత నెలలో నిర్వహించిన సీ.ఎం కప్ మండల క్రీడాకారులకు తన వంతు ఆర్థిక సహాయంతో భోజన సదుపాయం ఏర్పాటు చేసి వాలీబాల్ మహిళ విభాగంలో ప్రథమ స్థానం సాధించడానికి కృషి చేసిన కిష్టారం గ్రామపంచాయతీ కార్యదర్శి యం.వి రమణ ను ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సుజలా రాణి, గ్రామ పెద్దలు ఉడతనేని అప్పారావు, నరుకుళ్ళ అప్పారావు, నరుకుళ్ళ రవి, పానెం ఈశ్వర్, మారోజు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కులగణన పారితోషికాలు ఇవ్వాలని అంగన్వాడీలు ధర్నా!

వేంసూర్,జూన్ 5,ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన కులగణన సర్వేను నూటికి నూరుశాతం క్షేత్రస్థాయిలో అంగన్వాడీలు చేశారు.చేసిన వారికి ఒక్కొకరికి 10 వేల రూపాయల చొప్పున ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిన రెమ్యునరేషన్(పారితోషికం) సొమ్ము నెలలు గడిచినా ఇవ్వలేదని,కొన్ని జిల్లాలో ఇచ్చి ఖమ్మంజిల్లా లో,వేంసూరు మండలంలో ఇవ్వలేదని వెంటనే ఇవ్వాలని కోరుతూ గురువారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్స్ స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.కార్యాలయంలో అధికారులు భూభారతి గ్రామ సదస్సులలో ఉండటం చేత కార్యాలయ సిబ్బంది శారద కు వినతిపత్రాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మల్లూరు చంద్రశేఖర్,అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు సింగపోగు జీవమ్మ, వరకా నుశీల, ఎలిజబెత్, శాంతామని, నాగేశ్వరీ, రమాదేవి, బానోతు లక్ష్మి,గూగులో తు లక్ష్మి,రత్నకుమారి,పార్వతి,కళావతి,ధనలక్ష్మి,మారేసు,జయకుమారి, ఆనందకుమారి,శివమ్మ తదితరులు పాల్గొన్నారు.



# రమాకాంత్ పదోన్నతి పై మేనేజర్ గా బదిలీ...

## సన్మానించిన ఐఎన్టీయూసీ...

సత్తుపల్లి జూన్ 5 ప్రభాతవార్త

సత్తుపల్లి పట్టణంలోని జె.వి.ఆర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ లో విధులు నిర్వహిస్తున్న సేఫ్టీ ఆఫీసర్ రమకాంత్ ప్రమోషన్ పై కేటీకే ఓసి 2 ( భూపాలపల్లి ) ఏరియాకు బదిలీ అయ్యారు. బదిలీపై వెళుతున్న సందర్భంగా కొత్తగూడెం ఏరియా ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షులు రజాక్ ఆదేశాల మేరకు గురువారం జే.వి.ఆర్ ఓసి ఫిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో తీగల క్రాంతి కుమార్ బ్రాంచ్ సెక్రటరీ పాల్గొని పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరంతీగల క్రాంతి కుమార్ మాట్లాడుతూ సేఫ్టీ ఆఫీసర్ రమాకాంత్ సుమారు మూడు సంవత్సరాలు జే.వి.ఆర్ ఓసి లో సుషి ఇన్చార్జిగా , ప్రస్తుతం సేఫ్టీ ఆఫీసర్ గా ఉంటూ ఉద్యోగులతో కలిసి సంస్థ అభ్యున్నతికి , ఉత్పత్తి సాధనలో కీలకపాత్ర పోషించారు అని తెలియజే శారు. జేవిఆర్ ఓసి లో సేఫ్టీ ఆఫీసర్ గా ఉద్యోగు లతో కలిసిమెలిసి , వారి




యోగక్షేమాలు తెలుసుకుంటూ రక్షణతో కూడిన ఉత్పత్తి జే.వి.ఆర్ ఓసి కి నిర్దేశించిన వార్షిక లక్ష్యం ఉత్పత్తి సాధనలో కీలకపాత్ర పోషించారు అని క్రాంతి కుమార్ రమాకాంత్ ని కొనియాడారు. సుదీర్ఘకాలం కొత్తగూడెం ఏరియా జీకే ఓసీలో విధులు నిర్వహిస్తూ ఉద్యోగుల మన్ననలు పొందారని అదేవిధంగా జేవిఆర్ ఓసి లో కూడా ఉద్యోగుల మనసులో తనదైన మార్క్ సంపాదించుకున్నారని అన్నారు . ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి నాయకులు , కార్యకర్తలు , ఉద్యోగులు పాల్గొన్నారు.

# వేంసూర్ లో పర్యావరణ దినోత్సవ ర్యాలీ

వేంసూర్,జూన్ 5,ప్రభాతవార్త

.వేంసూరు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గురువారం రోజు విద్యార్థులు పర్యావరణ ర్యాలీ నిర్వహించారు.ప్రధానోపాధ్యాయులు బి.కె నరసింహారావు ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని,మొక్కలు నాటడం,వాహనాల వినియోగం తగ్గించడం ద్వారా వాతావరణ కాలుష్యం లేకుండా పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని తెలియజేశారు.విద్యార్థిని విద్యార్థులం బడిబా టలో భాగంగా వీధుల్లో కరపత్రాలు పంచుతూ విద్యార్థులను ప్రభుత్వ పాఠశా లలో



చేర్పించాలని కోరారు.విద్యార్థి ప్లాస్టిక్ కవర్లు ధరించి వాటర్ బాటిల్స్ దండ మెడలో వేసుకొని ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మయ్య బాబు,కిషోర్,విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రకృతి విపత్తును ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి.!

**-ఎంపీడీవో ఎస్.కె.సిలార్ సాహెబ్**

**తిరుమలాయపాలెం, జూన్ 05(ప్రభాత వార్త )**

రానున్న రోజులు వర్షాలు తీవ్రంగా ఉంటాయన్న అంచనాతో గత సంవత్సరం సెప్టెంబర్ లో కురిసిన భారీ వర్షాలకు ఖమ్మం జిల్లా తో పాటు తిరుమలాయపాలెం మండలం రాకాసి తండా పలు గ్రామాల్లో తీవ్ర నష్టాన్ని కలిగించిందని జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ ఆదేశాలతో ప్రకృతి విపత్తును ఎదుర్కునేందుకు తిరుమలాయపాలెం రైతువేదికలో మండల స్థాయి గ్రామస్థాయి అధికారులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఎస్ కే సిలార్ సాహెబ్ మాట్లాడుతూ మండల గ్రామస్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండి వర్షాలకు ప్రభావితమయ్యే గ్రామాలను ముందుగానే పసిగట్టాలని ఆయన అన్నారు. గత సంవత్సరం సెప్టెంబర్ లో వచ్చిన భారీ వర్షాలకు తిరుమలాయపాలెం మండలం రాకాసి తండాలో తీవ్ర నష్టాన్ని ఎదుర్కొన్నామని అలాంటి పరిస్థితి ఎదురైతే తీసుకోవలసిన జాగ్రత్తలపై ఆయన వివరించారు. గ్రామాల్లో వర్షపు నీరు





నిల్వ లేకుండా పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది ఎప్పటికప్పుడు సైడ్ కాలువలను శుభ్రం చేయాలని వర్షపు నీరు నిలిచే చోట బ్లీచింగ్ చల్లించి ఎప్పటికప్పుడు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామాల్లో కుళాయిలలో నీరు నిలువ లేకుండా చూడాలని ఆయన తెలిపారు గ్రామస్థాయిలో వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు అంటువ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పశు వైద్యులు పశువులకు గాలికుంటు వ్యాధులు తగలకుండా ముందుగానే చర్యలు చేపట్టాలని తెలిపారు. మండల స్థాయి గ్రామస్థాయి అధికారులంతా పూర్తిగా అప్రమత్తంగా ఉండాలని ఎక్కడ చిన్న సమస్య వచ్చినా వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి పుల్లయ్య, యం.పి.డి.ఓ. యస్.కె.శిలార్ సాహెబ్, తహశీల్దార్ జి.లూథర్ విల్సన్, యం.పి.ఓ. పి.సూర్యనారాయణ, మండల వ్యవసాయ అధికారి సీతారామరెడ్డి, వైద్యాధికారిణులు వసుంధర, హారిక, ఆర్.డబ్ల్యు.యస్. ఇంజనీర్ ఖలీల్, ఇరిగేషన్ శాఖ ఇంజనీర్ రామకృష్ణ, వైద్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.




## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**-ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి**

**నేలకొండపల్లి, జూన్ 5 ప్రభాతవార్త:**



పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరు బాధ్యతగా చేపట్టాలని, ఇందు కోసం పర్యావరణం పై అవగాహన పెంచుకోవాలని నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడించారు. గురువారం నేలకొండపల్లి లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. కళాశాల ఆవరణలో అధ్యాపకులు, విద్యార్థులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్స్‌పాల్ ఆలేటి పరంజ్యోతి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణతో పాటు వన్యప్రాణుల సంరక్షణ పైన కూడా విద్యార్థులు అవగాహన కల్గి ఉండాలని ఆమె చెప్పారు. విద్యార్థులు పర్యావరణం పట్ల విజ్ఞానం పెంచుకోవడమే కాక, పర్యావరణ బాధ్యత కల్గి ఉండాలని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్.శ్రీనివాసరావు, కళాశాల వైస్ ప్రిన్స్‌పాల్ డాక్టర్ బి.వెంకటేశ్వరరెడ్డి, ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.రమేష్, ఇతర అధ్యాపక బృందం, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# సమసమాజ స్థాపన కోసం పోరాడాలి

**సీపీఐఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకుడు సీవై పుల్లయ్య**

**నేలకొండపల్లి, జూన్ 5 ప్రభాతవార్త:**

సమసమాజ స్థాపన కోసం పోరాటం చేయాలని, సమసమాజం స్థాపన సాధించడమే అమరజీవి కే వి ఎల్ కు అర్పించే నిజమైన నివాళి అని



సీపీఐఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకుడు సీవై పుల్లయ్య పిలుపు నిచ్చారు. గురువారం నేలకొండపల్లి లోని పాత బస్టాండ్ సెంటర్ నందు పిడిఎస్ యు నాయకులు, అమరజీవి కోలేకపొంగు వెంకటేశ్వర్లు (కెవిఎల్ ) 41వ వర్ధంతి సభను సిపిఐ ఎంఎల్ మాస్ లైన ఆధ్వర్యంలో జరిగింది. ఈ సభకు పార్టీ సీనియర్ నాయకులు పగిడి కత్తుల వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సి వై పుల్లయ్య మాట్లాడుతూ కేవిఎల్ పోరాట ఉద్యమ పటిమను వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ పార్టీ డివిజన్ నాయకులు పగిడి కత్తుల రామదాసు, చిర్రాభిక్షం, పగడి కత్తుల నాగేశ్వరరావు, కొలి కపొంగు సీతారాములు, దామల రామదాసు,ఎస్ పరమేశ్వరరావు, భారతమ్మ, రాయబారపు యోహాను, గూడెల్లి పెదవేంకన్న, టీ డి పి నాయకులు గోగినేని సీతారామారావు,సీపీఎం నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, ప్రకృతివైద్యులు పి సి వీరాస్వామి, చిర్రా రవి, పమ్మి రవి, విజయ్, గోవింద గుర్వయ్య, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## 18న జరిగే దివ్యాంగుల మహార్యాలీని జయప్రదం చేయండి

**-టిడి జేపిసి చైర్మన్ పివి చలమయ్య పిలుపు**

**నేలకొండపల్లి, జూన్ 5 ప్రభాతవార్త:**



భారతదేశ త్రివిధ దళాల సైన్యంకు, భారత ప్రభుత్వంకు మద్దతుగా ఈ నెల 18వ తేదీన నేలకొండపల్లి నందు దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో జరుగనున్న మహార్యాలీని జయప్రదం చేయాలని టిడి జేపిసి చైర్మన్ పివి చలమయ్య పిలుపు నిచ్చారు. గురువారం నేలకొండపల్లి నందు తెంగాణ దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో పాలేరు నియోజకవర్గం, ఇతర మండలాల దివ్యాంగుల ముఖ్యులతో సమావేశం జరిగింది. ఈ మహార్యాలీలో దివ్యాంగులతో పాటు అన్ని స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి, తిరుమలాయపాలెం, రఘునాథపాలెం, ఖమ్మం రూరల్, నేలకొండపల్లి మండలాల కమిటి నాయకులు రామకృష్ణ, వెంకటేశ్వర్లు, తిరుపతమ్మ, భిక్షం, శ్రీను, గోపి, రాజ్‌స్వామి, నాగరాజు, పుల్లయ్య, కొరివి వీరన్న, రఫీ, అనిత తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

**-ఏడీఏ సరిత, ఏవో వాణి**

**కూసుమంచి, జూన్ 5 (ప్రభాతవార్త) :**



నిషేధిత విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పాలేరు డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకురాలు సరిత, మండల ఏవో వాణి అన్నారు. గురువారం టాస్క్ ఫోర్స్, కూసుమంచి అదనపు ఎస్సై దివ్యశ్రీ ఆధ్వర్యంలో కూసుమంచి మండల కేంద్రంలోని విత్తనాల దుకాణాలను వారు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ డీలర్లు విత్తన చట్టానికి లోబడి వ్యాపారం చేయాలని, నిషేధిత విత్తనాలను విక్రయించినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. బిల్లుపై తప్పనిసరిగా రైతు సంతకం తీసుకోవాలని సూచించారు. రైతులు కొనుగోలు చేసిన విత్తనాలకు సంబంధించిన బిల్లును, ఆ ప్యాకెట్లను పంట కాలం పూర్తయ్యే వరకు భద్రపరచుకోవాలని, విత్తన దుకాణాలలో కొనుగోలుకు వచ్చిన రైతులకు తెలియజేశారు. గ్రామాలలో ఎక్కడైనా బీటీ 3 విత్తనాలను సరఫరా చేస్తున్నట్లుగాని, విక్రయించినట్టుగాని సమాచారం అందితే వెంటనే వ్యవసాయ శాఖ లేదా పోలీసువారికి సమాచారం అందించాలని కోరారు.



## గ్రామాలలో ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టండి

**-ఎంపిడివో యం.యర్రయ్య వెల్లడి**

**నేలకొండపల్లి, జూన్ 5 ప్రభాతవార్త:**

ప్రస్తుత వర్షాకాలం దృష్ట్యా గ్రామాలలో ఎటువంటి విపత్తులు జరుగకుండా నివారణగా ముందస్తుగా జాగ్రత్త చర్యలు చేపట్టాలని నేలకొండపల్లి ఎంపిడివో యం.యర్రయ్య వెల్లడించారు. గురువారం నేలకొండపల్లి లోని రైతు వేదిక నందు స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆధ్వర్యంలో ప్రకృతి వైపరీత్యాల నివారణ పై గ్రామ, మండల స్థాయి అధికారులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సు లో ఎంపిడివో యం.యర్రయ్య మాట్లాడుతూ వర్షాల వలన జరిగే నష్టాల పట్ల గ్రామాలలో ప్రతి ఒక్కరికి అవగాహన కల్గి ఉండాలని, అటువంటి నష్టాలు జరుగకుండా ఏయే జాగ్రత్త చర్యలు ముందుగా చేపట్టాలనే విషయమై గ్రామ స్థాయిలో అధికారులు ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని ఆయన చెప్పారు. ఇందు కోసం ఒక టీమ్‌గా ఏర్పడి ముందస్తుగా నివారణ చర్యలు చేపట్టాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషలాఫీసర్ రవికుమార్, మండల తహసీల్దార్ ఒరుగంటి వెంకటేశ్వర్లు, ఎంఇవో బి.చలపతిరావు, ఎంపివో శివ, వైద్యశాఖ అధికారులు, ఏపిఎం, ఏపివో, గ్రామ పంచాయతీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## చిన్నారులను ఆశీర్వదించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల

**నేలకొండపల్లి, జూన్ 5 ప్రభాతవార్త:**



పాలేరు నియోజకవర్గం సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు మేనకోడలు, రాజేశ్వరపురం గ్రామంకు చెందిన నామవరపు శ్రీను, ఉమారాణి దంపతుల కుమార్తెల ఓణీల అలంకరణ వేడుకలకు గురువారం రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాదు హాజరై చిన్నారులు వైష్ణవి, వర్షితలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, బొడ్డు బొందయ్య, జెర్రిపోతుల అంజని, యడవల్లి నాగరాజు, యడవల్లి తిరపయ్య, బచ్చలకూరి వంశీ, పెద్దపాక ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ నిర్మూలనకు కృషి చేయాలి

**- కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ర్యాలీ**

**- జెండా ఊపి ప్రారంభించిన కలెక్టర్ జితేష్ వి పాటిల్**



**కొత్తగూడెం, జూన్ 5 – ప్రభాతవార్త:**

తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయము కొత్తగూడెం ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం గ్రీన్ ర్యాలీని సింగరేణి మహిళా కళాశాల నుండి పోస్ట్ ఆఫీస్ సెంటర్ మీదుగా కొత్తగూడెం బస్టాండ్ నుంచి ఐ.ఎం.ఏ హాల్ వరకు నిర్వహించినారు. ఈ యొక్క ర్యాలీని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, పర్యావరణ ఇంజనీర్, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయము కొత్తగూడెం నుంచి రవీందర్‌లు పాల్గొని క్యాప్స్, నారసంచులను విడుదల చేసి ర్యాలీలో పాల్గొన్న వారందరికీ పంచడంతోపాటు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీలో కేటీపీస్, సింగరేణి ఎన్విరాన్మెంట్ డిపార్ట్మెంట్ అధికారులు, ఇతర ఉమ్మడి జిల్లా పరిశ్రమల ప్రతినిధులు, సింగరేణి కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ ప్రపంచ పర్యావరణ దినోత్సవం జూన్ 5 సందర్భంగా ప్రత్యేక ఉద్దేశ్యమైన "ప్లాస్టిక్ కాలుష్యాన్ని ప్రపంచ వ్యాప్తంగా అంతం చేద్దాం" అనే అంశంపై అవగాహన సదస్సు ను బి. రవీందర్ పర్యావరణ ఇంజనీర్ ఆధ్వర్యంలో ఐ.ఎం.ఏ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా పర్యావరణ ఇంజనీర్ బి. రవీందర్ మాట్లాడుతూ... పర్యావరణ కాలుష్య నియంత్రణ చట్టాలు జిల్లాలో వాటి అమలును, పరిశ్రమలు మరియు ప్రజలు వారి దైనందిన జీవితములో తీసుకోవలసిన పర్యావరణ హితమైన చర్యలు గురించి వివరించినారు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించి వాటి బదులుగా నారా లేదా గుడ్డ సంచులను వాడాలని కోరారు. డాక్టర్ పావని, అధ్యాపకురాలు సింగరేణి స్కూల్, కొత్తగూడెం ప్రభాకర రావు, శ్రీనివాస బాబు చీఫ్ ఇంజనీర్స్, కేటీపీఎస్‌లు మాట్లాడుతూ... పర్యావరణహితమైన చర్యలను గురించి, ప్రాముఖ్యతను వివరించారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, కొత్తగూడెం తరఫున బి. రవీందర్, పర్యావరణ ఇంజనీర్, సి హెచ్. అజయ్ కుమార్ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసినారు.

# ప్రకృతిని రక్షిద్దాం.. భావితరాలకు ఆదర్శంగా నిలుద్దాం...

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్**



**కొత్తగూడెం లీగల్, జూన్ 5 – ప్రభాతవార్త:**

ప్రకృతిని రక్షించి, భావితరాలకు ఆదర్శంగా నిలుద్దామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు ప్రాంగణంలో గురువారం మొక్కలు నాటి అనంతరం ఆయన మాట్లాడుతు.. పర్యావరణాన్ని సంరక్షించడమే నేటి తరానికి గొప్ప బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. మొక్కలు నాటి వాటి సంరక్షణ ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన జీవన వాతావరణాన్ని అందించవచ్చని ఆయన అన్నారు. మానవ మనుగడ సజావుగా సాగాలంటే ప్రకృతిని కాపాడుకోవాలని అన్నారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు తీసుకోవాలన్నారు. పర్యావరణంపై శ్రద్ధ చూపడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ అన్నారు. అనంతరం కోర్టు ప్రాంగణం నుండి పోస్ట్ ఆఫీస్ సెంటర్ వరకు పర్యావరణ దినోత్సవ ర్యాలీను జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రారంభించారు. ఈ ర్యాలీలో పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంచే నినాదాలు, ఫ్లెక్సీలు ప్రదర్శించబడ్డాయి. ఈ ర్యాలీలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ పాటిల్ వసంత్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్, అదనపు సీనియర్ సివిల్ జడ్జి కె. కవిత, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి రవికుమార్, స్పెషల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు, డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ కోటేశ్వరరావు, బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ జె. గోపిక్రిష్ణ, వన్ టౌన్ సిఐ కరుణాకర్, పీ.పీలు, ఏ.పీ.పీలు న్యాయవాదులు, న్యాయవాద గుమస్తాలు, పోలీసు అధికారులు, ఏ.వోలు మోహన్ దాస్, జె.కిరణ్ కుమార్, కోర్టు సిబ్బంది రామిశెట్టి రమేష్, మీనా కుమారి, నాజర్ మల్లికార్జున్, లగడపాటి సురేష్, ధికొండ రవికుమార్, రామకృష్ణ, సిస్టమ్ ఆఫీసర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు అంతా.. నేను ఏది చెప్తే అదే చేస్తారు

**నేను మోనార్కును.. నన్ను ఎవరూ ఏం చేయలేరు ?**

**రెవెన్యూ రికార్డులో రహదారి ఉందని తేలినగాని చేతులెత్తేస్తున్న అధికారులు ...**

**అధికారులు అంతా నేను ఏది చెప్తే అదే చేస్తారు**

**ప్రభుత్వ దారి ఉన్నా మీకు ఇచ్చేది లేదంటూ బెదిరింపులు...**

**కాళ్లకు చెప్పులు అరిగేలా తిరిగినా పట్టించుకోని అధికారులు ...**

**ఆవేదనలో నిరుపేద రైతులు....**





**చింతకాని, ప్రభాతవార్త**

రాజుల సొమ్ము రాళ్లపాలైనట్లు ప్రభుత్వ రహదారి ఓ బడా నేత పాలైంది అనడంలో సందేహం లేదనిపిస్తుంది.. రెవెన్యూ రికార్డులో ప్రభుత్వ రహదారి ఉందని తేలినగాని సంబంధిత రెవెన్యూ అధికారులు విచారణలో ప్రభుత్వ దారి కబ్జాకి గురైందని తెలిసిన గాని అధికారులు ఆ బడా నేత జోలికి వెళ్ళకుండా చేతులెత్తేస్తున్న దుస్థితి చోటుచేసుకుందంటే ఆ నేతకు రాజకీయ అండదండలు పుష్కలంగా ఎలా ఉన్నాయో దీన్నిబట్టి చూస్తే అర్థమవుతుంది అంతటితో ఆగకుండా నేను మోనార్కని నన్ను ఎవరు ఏమి చేయలేరు మీరు ఎవరి దగ్గర కెళ్ళిన నన్ను ఏమి చేయలేరు మీరు ఏం చేసుకుంటారో చేసుకోండి మీరు దారి కావాలంటూ నాకు ఎదురు తిరిగితే మిమ్మల్ని జైల్లో ఊచాలు లెక్క పెట్టేటట్టుచేస్తానని మమ్మల్ని పలు రకాలుగా బెదిరిస్తున్నాడని నిరుపేద రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని కోదుమూరు రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 334,335లో ఉన్నటువంటి ప్రభుత్వ రహదారి లచ్చగూడెం గ్రామానికి చెందిన ఓ బడ నేత యమదర్జాగా కబ్జా చేసుకుని అనుభవిస్తున్నాడని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గత 50 సంవత్సరాల నుంచి మా పంట పొలాలకు వెళ్లేటువంటి రహదారిని ఓ బడా నేత రాజకీయ అండదండలతో మాపై దౌర్జన్యంగా ఆక్రమించుకొని మమ్మల్ని పలు రకాలుగా దారి ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నాడని వారు తెలిపారు అంతెందుకు ఇటీవలే జాతీయ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకంలో రోడ్డు పోస్తున్న కూలీలకు మీరు ఈ రోడ్డు పోయటానికి వీల్లేదు ఒకవేళ రోడ్డు పోస్తే జైల్లోఊచాలు లెక్క పెట్టాల్సిందేనని బెదిరించి అక్కడ నుంచి కూలీల ను ఇంటికి పంపించిన పరిస్థితులు లేకపోలేదని వారు అన్నారు వాస్తవానికి రెవెన్యూ రికార్డులో ఈ సర్వే నెంబర్లలో బహు స్పష్టంగా ప్రభుత్వ రహదారి ఉందని తేలిన గాని సంబంధిత రెవెన్యూ అధికారులు ఈ విషయంపై నోరు మెదపడం లేదని అలా కాకుండానే అడుగు కూడా ముందుకేసేది లేకుండా పోయిందని వారు అన్నారు రెవెన్యూ కార్యాలయం చుట్టూ కాళ్లకు చెప్పులు అరిగేలా తిరిగిన ఎన్ని ప్రదక్షణలు చేసిన కనీసం మా గోడును పట్టించుకునే పాపను పోలేదన్నారు ఖమ్మం ఆర్డిఓ కి ఎన్నిసార్లు దరఖాస్తులు విన్నయించిన గాని ఇదిగో వస్తా ..అదిగో వస్తా.. అంటూ కుంటూ సాకులు చెప్పి కాలయాపన చేస్తున్నాడు తప్ప ఏమాత్రం స్పందించడం లేదన్నారు..

**పూర్తిస్థాయిలో విచారించి చర్యలు తీసుకుంటాం ..ఆర్డీవో**

కోదుమూరు రెవెన్యూ పరిధిలో 334,335 సర్వే నెంబర్లు లలో ప్రభుత్వ రహదారి నీ కబ్జా చేసుకొని ఓ బడా నేత అనుభవిస్తు నిరుపేద రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాడని విషయంపై ఖమ్మం ఆర్డిఓ జి నరసింహారావుని వార్తా వివరణ కోరగా ఇట్టి విషయం ఇప్పుడే నా దృష్టికి వచ్చిందని దీనిని పూర్తిస్థాయిలో విచారించి నిందితులపై తగు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు

**ఇదిగో వస్తా.. అదిగో వస్తా అంటున్నాడు ..పట్టించుకోవడం లేదు...కొమ్మినేని బాబు ...బాదిత రైతు**

మా పంట పొలాలకు వెళ్లేటువంటి ప్రభుత్వ రహదారి నీ లచ్చగూడెం గ్రామానికి చెందిన ఓ బడా నేత ఆక్రమించుకున్నాడని అతని దగ్గర నుంచి మాకు దారి ఇప్పించాలని ఖమ్మం ఆర్డిఓకు దరఖాస్తు చేసుకుంటే ఇదిగో వస్తా అదిగో వస్తా అంటూ కుంటి సాకులు చెప్పి ఎన్ని నెలలు గడిచినా రావడం లేదని బాధిత రైతు కోమ్మినేని బాబు ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి మా పంట పొలాలకు వెళ్లేందుకు మా దారిని మాకు ఇప్పించవలసిందిగా విజ్ఞప్తి చేశారు ...




**ప్రదక్షి ణలు చేసిన పట్టించుకోవటం లేదు...మద్ద సీతయ్య..**

బాధిత రైతు కాళ్లకు చెప్పులు అరిగేలా సంవత్సరాలు తరబడి ఎన్ని ప్రదక్షి ణలు చేసి, రెవెన్యూ కార్యాలయాలు చుట్టు తిరిగిన గాని కనీసం పట్టించుకున్న పాపాన పోలేదని బాధిత రైతు మద్ద సీతయ్య ఆవేదన వ్యక్తం చేశారు మా దారి మాకు ఇప్పించలని ఆయన కోరారు.

## అనుమానస్పద స్థితిలో యువకుడు మృతి



*అశ్వారావుపేట రూరల్, జూన్ 5 ప్రభాతవార్త:*
అనుమానస్పద స్థితిలో యువకుడు మరణించిన సంఘటన గురువారం మండలంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని పెదవాగు ప్రాజెక్టు వద్ద మండలంలోని ఆసుపాకగ్రామానికి చెందిన వీర్నాల సతీష్(27) పెదవాగు ప్రాజెక్ట్ కట్టపైవిగతజీవిగా కనిపించాడు. అనుమాన స్పద స్థితిలో యువకుడు మృతదేహం లభ్యంకావడంతో పోలీస్‌లు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు.

## జాయింట్ సర్వేచేసి భూములను అప్పగించండి

### వినతిపత్రాలు అందజేసిన రామన్నగూడెం వాసులు



*అశ్వారావుపేట రూరల్, జూన్ 5 ప్రభాతవార్త:*
మండల పరిధిలోని రామన్నగూడెం వాసులు తమ సమస్యల పరిష్కారానికి గురువారంరెవెన్యూ కార్యాలయం, అటవీ రేంజర్, ఎస్ఐలకు ఆదివాసీ సంక్షేమ పరిషత్‌ఆధ్వర్యంలో వినతిపత్రాలు అందజేశారు. ఈ



మేరకు వారు మాట్లాడుతూ రామన్నగూడెంగ్రామ రెవెన్యూ సర్వేనెంబర్ 30,36,39లకు సంబంధించి గతంలో జిల్లాకలెక్టర్ ఇచ్చిన ఆర్డర్స్, హైకోర్టు ఇచ్చిన ఆర్డన్స్ ప్రకారం ఈనెల 8వతేదీ లోపు జాయింట్ సర్వే నిర్వహించి పంచనామా నిర్వహించి ఆ భూములనుఆదివాసీలకు అప్పగించాలని అన్నారు. 8వ తేదీ లోపు అప్పగించకపోతే 9వ తేదీనుండి రెవెన్యూ కార్యాలయం, అటవీశాఖ కార్యాలయం దగ్గర నిరవధి నిరాహారదీక్షలు చేస్తామని వినతిపత్రంలో పేర్కొన్నారు.

## బిజేపి నాయకులు బాలాజీ నాయక్ గుండెపోటుతో మృతి



*తల్లాడ, జూన్ 05, ప్రభాతవార్త*
బిజేపి జిల్లా నాయకులు బాలాజీ నాయక్ గుండెపోటుతో మృతి చెందారు. బాలాజీ నాయక్ స్వగ్రామం అంజనాపురంలో విషాదం నెలకొంది. బాలాజీ నాయక్ బిజేపిలో దశాబ్ద కాలం నుండి క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. బాలాజీ నాయక్ పశ్చిమ బెంగాల్‌లోని కలకత్తాలో గుండెపోటు రావడంతో ఒక్కసారి కుప్పకూలి పోయారు. విషయం కుటుంబ సభ్యులకు తెలియడంతో వారు హుటాహుటీన కలకత్తా వెళ్ళారు. గ్రామంలో ఎంతో సౌమ్యుడిగా పేరున్న బాలాజీ నాయక్ మరణంతో అటు పార్టీలో, ఇటు గ్రామంలో తీవ్ర విషాదం కలిగించింది. బాలాజీ నాయక్‌కు భార్య, ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

### పలువురు నివాళులు...

బాలాజీ నాయక్ మృతదేహాన్ని ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి రాజేష్ నాయక్, జిల్లా అధ్యక్షుడు దశరథ్ నాయక్, కార్యదర్శి కృష్ణ నాయక్ తదితరులు సందర్శించి నివాళులర్పించారు.

### బిజేపి నాయకులు నివాళులు...

బాలాజీ నాయక్ మృతి పట్ల మండల బిజేపి అధ్యక్షుడు చల్లా నాగులు, సీనియర్ నాయకులు ఆపతి వెంకట రామారావు, పెరిక కిరణ్ తదితరులు బాలాజీ నాయక్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. వారి మరణం బిజేపికు తీరని లోటని వారు వాపోయారు.

## బాలపేట, కుర్నవల్లి గ్రామాల్లో భూభారతి రెవెన్యూ సదస్సులు



తల్లాడ, జూన్ 05, ప్రభాతవార్త
భూభారతి గ్రామ సభల్లో భాగంగా మూడవ రోజు బాలపేట, కుర్నవల్లి గ్రామాల్లో రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. కుర్నవల్లిలో 85 దరఖాస్తులు రాగా, బాలపేటలో 146 దరఖాస్తులు స్వీకరించారు. తహశీల్దార్ సురేష్‌కుమార్, డిప్యూటి తహశీల్దార్ స్టాలిన్, గిర్దావర్లు యం. భాస్కర్, ఎర్రి కృష్ణమూర్తి, ఖాజా మొయినుద్దీన్, సిబ్బంది వెంకటేశ్వర్లు, షేక్ రహీమ్, నరేష్, మీర్జా షరీఫ్, ఆపరేటర్ రవి, చిట్టెమ్మ, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## సుదా కృష్ణయ్యకు నివాళులు

*తల్లాడ, జూన్ 05, ప్రభాతవార్త*



మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో గురువారం నిర్వహించిన సుదా కృష్ణయ్య దశదిన కార్యక్రమానికి తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై కృష్ణయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దగ్గుల రఘుపతిరెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షులు ఎర్రి కృష్ణారావు, సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీను, కటికి కిరణ్‌కుమార్, భూక్యా అంజయ్య, జమాల్, బుచ్చిబాబు, దుగ్గిదేవర రవీంద్ర తదితరులు నివాళులర్పించారు.